తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
18 నవంబర్ 2025
పేజీలు : 10
Follow :

## వైద్య, విద్యా రంగానికి

# మెదక్ మరో మైలురాయి

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 17 (జనం సాక్షి):** ప్రభుత్వం వైద్య, విద్యా రంగానికి పెద్దపీట వేస్తుంది. ప్రభుత్వ వైద్య విద్యారంగానికి మెదక్ మరో మైలురాయి అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మెదక్ పట్టణంలోని పిల్లికొట్యాల శివారులో ప్రభుత్వ వైద్య కళాశాలకి శంకుస్థాపన భూమి సర్వే నెంబర్ 890లో, 20 ఎకరాల విస్తీర్ణ భూమిలో, రాష్ట్ర ప్రభుత్వం రూ.180 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో, నూతన ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే రోహిత్ రావు శంకుస్థాపన జరిపారు. వైద్యరంగ అభివృద్ధికి ఇది ఓ చిరస్మరణీయ ఘట్టమని, జిల్లా విద్యార్థులకు మెడికల్ సీట్లు అందుబాటులోకి రావడం, వైద్య సేవలు మరింత అందుబాటులోకి రావడం వల్ల స్థానిక ప్రజలకు, విద్యార్థులకు సహాయ పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ "ప్రభుత్వ ప్రాధినిధ్యంతో, సమగ్ర వైద్యసదుపాయాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నూతన వైద్య కళాశాలతో జిల్లా అభివృద్ధి మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రాథమిక వైద్యంతో పాటు అత్యంత ప్రధానమైన వైద్య విద్యను అందించేలా మెడికల్ కళాశాలను రూపొందిస్తున్నామన్నారూ. ప్రతిభావంతులకు మెడికల్ విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. నూతనంగా నిర్మించనున్న వైద్య కళాశాల భవనాలు, అనుబంధ హాస్పిటల్ ఆధునాతన వైద్య సదుపాయాలతో నిర్మాణాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా, సూపర్డెంట్ సునీత, డిసిహెచ్ఎస్ శివ దయాల్, ఎంసీఏ హెచ్ఓడి రాజశ్రీ, వివిధ,ప్రొఫెసర్లు, ప్రజా ప్రతినిధులు, ఆరోగ్య శాఖా అధికారులు పాల్గొన్నారు.



# పెండింగ్ పనులను పూర్తి చేయాలి

### నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
### డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, నవంబర్ 17(జనంసాక్షి):** డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పెండింగ్ పనులన్నింటిని త్వరిత గతిన పూర్తి చేసి, డిసెంబర్‌లోగా ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ఆర్టీసీ డిపోకు సమీపంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనుల పెండింగ్ వివరాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న డిసెంబర్ లోగా గృహాల ప్రారంభోత్సవం చేపట్టనున్నందున, మిగిలి ఉన్న పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అర్హులైన నిజమైన లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందేలా అధికారులు జాబితాను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్టీసీ డిపో వద్ద నిర్మితమైన 195 ఇళ్లలో విద్యుత్ సౌకర్యాలు, ప్లంబింగ్, ఫ్లోరింగ్,పెయింటింగ్ పనులు మిగిలి ఉన్నందున, వాటిని ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారి నుంచి ఇళ్ల వరకు చేరుకునేలా రహదారి పనులు చేపట్టి పూర్తి చేసి, ప్రజలకు సౌకర్య వంతమైన రవాణా వాతావరణం కల్పించాలని పంచాయతీ రాజ్ అధికారుల ను ఆదేశించారు. ఇళ్ల పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి, పచ్చదనాన్ని పెంపొందించే చర్యలు చేపట్టి, అక్కడ నివసించే ప్రజలకు ఆరోగ్యకరమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని మున్సిపల్ శాఖకి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ దేవ సహాయం, గృహ నిర్మాణ శాఖాధికారి సంగప్ప, ఈఈ పంచాయతీరాజ్ విజయ్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరం

### సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
### జడ్చర్లకు చేరిన సిపిఐ ప్రచార జాతకు ఘన స్వాగతం



**జడ్చర్ల, నవంబర్ 17 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ పార్టీ సమర శంఖారావం పూరించిందని సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ధ్వజమెత్తారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాల నేపథ్యంలో డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను ఆకాంక్షిస్తూ రాష్ట్ర వ్యాప్త చేపట్టిన సిపిఐ ప్రచార బస్సు జాత సోమవారం జడ్చర్ల పట్టణానికి చేరుకుంది. ప్రచార జాతకు సిపిఐ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజా నాట్యమండలి కళాకారుల ఆటపాటలతో సభా స్థలం మారుమోగింది. ఈ సందర్భంగా సిపిఐ ప్రచార సభలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సంపూర్ణ స్వాతంత్ర్యరణ *మిగతా 12లో..*

# ధాన్యం డబ్బు పడడం లేదు

### మంగళి దుర్గమ్మ, భర్త మంగళి శంకర్
### ఆవేదన సోషల్ మీడియాలో హల్చల్



**మెదక్, నవంబర్ 17 (జనం సాక్షి):** మెదక్ జిల్లా చిన్న గణపురం చెందిన మంగళి దుర్గమ్మ ఈ వర్షాకాలం సీజన్లో తనకు పండిన వడ్లను చిన్న ఘనపూర్ సహకార సంఘం ద్వారా 25 రోజుల క్రితం తూకం వేసి రైస్ మిల్లుకు పంపించినట్లు తెలిపారు. ఈ వడ్లకు సంబంధించిన డబ్బులు ఇప్పటికి తన ఖాతాలో జమ కాలేదని సోషల్ మీడియా ద్వారా తన ఆవేదనను వ్యక్తం చేశారు. "మా వరి ధాన్యాన్ని *మిగతా 10లో..*

# పట్టపగలే చోరీ

### 150 గ్రాముల బంగారం, కిలో వెండి దోపిడీ





**జహీరాబాద్ టౌన్,నవంబర్ 17 (జనం సాక్షి)** జహీరాబాద్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనిలో ఆదివారం పట్టపగలే దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు.కాలనిలోని పత్రిక విలేకరి శ్రీనివాస్ రెడ్డి ఇంటిలో మధ్యాహ్నం 2-5 గంటల మధ్యలో దొంగతనానికి పాల్పడ్డారు.దాదాపుగా 150 గ్రాముల బంగారు నగలు,1కేజీ వరకు వేడిని దొంగలు అపహరించుకు *మిగతా 13లో..*

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 17 (జనం సాక్షి)**

గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పరిధిలోని బాస్రా చెరువు గ్రామంలో మొట్ట మొదటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇంది రమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. బాస్రా చెరువు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లులో మొదటి దశలో పద్మమ్మ మంజూరు కావడం జరిగినది. సోమవారము ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కానుకను అందజేశారు .ఎమ్మెల్యే కి లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగినది. దాదాపుగా 1500 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న, త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డితో సాధ్యమైనది అని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు .ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎం కి మంత్రి కి మా ఎమ్మెల్యే కి రుణపడి ఉంటామని వారికి ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా రైతు సమితి సంఘం మాజీ అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు ఆలయం కమిటీ ఛైర్మన్ బోయ వెంకట రాములు మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ సర్పంచ్ హరిత నరసింహా రెడ్డి, నాయకులు కృష్ణ రెడ్డి, రంగన్న, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.







## ఇందిరమ్మ ఇంటికి ఎంపీడీఓ భూమిపూజ

**మాగనూర్ నవంబర్ 17 (జనం సాక్షి)**

మండలం లోని వడ్వాట్ గ్రామంలో సోమవారం గుంటగారి పద్మమ్మ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఎంపీడీఓ శ్రీనివాస్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లను త్వరిత గతిన నిర్మించుకోవాలని లబ్దిదారుల ను కోరారు.విడతల వారీగా అక్కౌం ట్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో హౌసింగ్ ఏఈ ఆంజనేయులు ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవికుమార్, మాజీ సర్పంచ్ జి రవీందర్ , రాఘవ రెడ్డి,గోపాల్ రెడ్డి, వాకిటి చిన్న కిష్టన్న , కృష్ణమూర్తి , గ్రామ పెద్దలు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు కళలలో రాణించాలి

**- మహిపాల్ రెడ్డి**

**నారాయణపేట నవంబర్ 17(జనం సాక్షి):**

విద్యార్థులు చదువుతో పాటు కళలలో రాణించి ప్రతిభ చూపాలనీ ఎస్పి బాలసుబ్రహ్మణ్యం అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాల శాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పట్టణంలోని పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన దేశ భక్తి గీటాల పోటీలలో 70మంది విద్యార్థులు పాల్గొని పోటాపోటిగా గీతాలను ఆలపిం చారు. ఈపో టిలకు న్యాయ నిర్నేతగా ఎస్పి అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు చదువుతోపాటు తమకు ఇష్టమైన కళలు నేర్చుకోని దేశ సంస్కృతి సాంప్రదా యాన్ని కాపాడి దేశానికి ఉపయోగ పడే ప్రయోజకు లుగా తయారై బారతీయుల ఘన కీర్తిని ప్రపంచానికి చాటలని అన్నారు. ఈ కార్యక్రమంలో లై బ్రెరియన్ శిల్ప, రామ్మోహన్, పిడి పర్వీన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



## దొంగ దొరికాడు...

**మెకానిక్ గా పనిచేస్తూ మోటార్లు స్వాహా**

**పనిలో పెట్టుకున్న యువకులను దొంగలను చేశాడు**



**కృష్ణ, నవంబర్ 17 (జనం సాక్షి):**





కృష్ణ మండల పరిసరా ల్లో వ్యవసాయ పొలాల్లో ఓటర్లను తస్కరిస్తు ఎట్టకేలకు మోటార్ల దొంగ దొరికిపోయాడు. కృష్ణ మండలం గుడేబల్లూర్ శివారులోని టైరోడ్ దేవాలయ కమర్షియల్ కాంప్లెక్స్‌లో లక్ష్మీ నరసింహ రివైండింగ్ వర్క్ షాప్ నాలు గు సంవత్సరాల నుండి మోటార్ మెకానిక్ దుకునాం పెట్టుకున్న మక్తల్ నియోజకవర్గ పరిధిలో గుడిగండ్ల విజయకుమార్ అనే యువకుడు తరచూ వ్యవసాయ బార్ మోటార్లను దొంగలించడం పనిగా పెట్టుకున్నాడు. అంతే కాకుండా పనిలో పెట్టుకున్న ఇద్దరు యువకులను దొంగలుగా మార్చాడు. వారితో కలిసి చుట్టూ పక్కల ఉన్న గ్రామాలలో, పొలంలో ఉన్న రైతుల మోటర్లు, స్టార్టర్లు వైర్లు, దొంగతనం చేయడం అలవాటు చేసుకున్నాడు. కర్ణాటక రైచూర్ జిల్లా పరిధిలోని శనివారం గంజుపల్లికి దొంగతనానికి వెళ్ళినప్పుడు అక్కడ మోటార్ దొంగతనం చేస్తుండగా గ్రామ ప్రజలు చూసి పట్టుకున్నారు. కార్ తో సహా వెళ్ళినప్పుడు, గుడెబల్లూరు నుండి ఆదివారం రైతులు, సోమ ప్రకాశయ్య, సోమ సంతోష, రైచూర్ కాంగ్రెస్ నాయకుడు రవి బోస్ రాజు దగరకు వెళ్లి, మాట్లాడి తక్షణమే వాళ్లకు సహాయ సహకా రాలు, అందించాలని. రైచూర్ రూరల్ ఎస్సై దంబల్ ప్రకాష్ రెడ్డి కి అన్నారు. దొంగతనంకి పాల్పడ్డ వ్యక్తిని చర్యలు తీసుకో వాలని కాంగ్రెస్ నాయకులు రవి బోస్ రాజు కోరారు. అనంతరం కర్ణాటక రాయచూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై దంబల్ ప్రకాష్ రెడ్డీ ఆదివారం టైరోడ్‌కీ వచ్చి గుడెబల్లూరు గ్రామనికి చెందిన రైతుల కొన్ని మోటర్లు చూసి దుకాణంలో పెట్టిన మోటార్లను వాహనంలో దాన్ని రాయచూర్ కు తీసుకొని , కేసు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా కృష్ణ ఎస్సై నవీద్ మాట్లాడుతు కేసు కర్ణాటక పోలీసులు చేశారని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో దొంగతనాలు జరిగి ఉంటే దర్యాప్తు చేపడతామని తెలిపారు.

## శీతాకాలపు పొగమంచు ప్రమాదాలు వాహనదారుల కోసం సూచనలు

**- జిల్లా ఎస్పీ డి. జానకి**



**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్17 (జనం సాక్షి):** మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో శీతాకాలం తీవ్రత, ఉదయం రాత్రి వేళల్లో పొగమంచు ఎక్కువగా ఉండడం వల్ల రహదారులపై ముందున్న వాహనాలు స్పష్టంగా కనిపించకపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ సమయంలో ప్రమాదాలు నివారించేందుకు అన్ని వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి. జానకి, సూచించారు. శీతాకాలంలో రోడ్లపై ప్రయాణించే ప్రతీ ఒక్కరూ పై సూచనలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా ప్రయాణించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## బండమీదిపల్లిలో మెగా రక్తదాన శిబిరం



**మహబూబ్ నగర్ టౌన్ నవంబర్ 17 (జనం సాక్షి):**

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బండమీదిపల్లిలో కీర్తిశేషులు డాక్టర్ టంకర అజయ్ కుమార్ గౌడ్ గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. రక్తదానం ప్రాణాలను కాపాడుతుంది అనే మహత్తర ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అజయ్ గౌడ్ బంధువు చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చు. ఇది ప్రాణాపాయంలో ఉన్నవారికి అందిస్తే వారికి పునర్జన్మ ఇచ్చినట్టే అవుతుంది. రక్తదానం చేయడం ద్వారా రక్తదానం చేసిన వారికి కూడా ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి శరీరంలో ఇనుము అధికంగా పేరుకపోవడం ద్వారా ఎన్నో రోగాల బారిన పడుతుంటారు. ఈ రక్తదానం చేయడంవల్ల వారికి మంచి జరుగుతుంది. శరీరంలోనీ ఐరన్ శాతం పెరుగుతే గుండె ఆరోగ్యానికి హానికరంగా ఉంటుంది, రక్తదానం చేయడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుందని ఆయన అన్నారు. డాక్టర్ అజయ్ కుమార్ గౌడ్ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేస్తే, ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని నమ్ముతున్నాం అని పేర్కొన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఒకరికి ప్రాణదానం చేశామనే భావన గొప్ప మానసిక సంతృప్తిని, ఆనందాన్ని ఇస్తుంది. రక్తదానం చేసిన వారిని ప్రతి ఒక్కరికి బంధుమిత్రులకి అభినందనలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో డాక్టర్ అజయ్ గౌడ్ గారి స్నేహితులు,న్యూ లైఫ్ హాస్పిటల్ సిబంది,బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**గుండుమల్ నవంబర్ 17 (జనం సాక్షి)**
కొడంగల్ నియోజకవర్గం గుండుమల్ గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల ను కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పైలట్ గ్రామమైన ముదిరెడ్డి పల్లి కి మొత్తం 104 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, అందులో సోమవారం ఆరు ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. లబ్ధిదారులు కూడా ఆనందం వ్యక్తం చేశారని ఆమె తెలిపారు. ప్రభుత్వ సహాయంతో లబ్ధిదారులు చాలా చక్కగా ఇండ్లను నిర్మించుకున్నారని చెప్పారు. గ్రామంలో ఇంకా 91 ఇండ్ల నిర్మాణాలు రూఫ్ లెవెల్, స్లాబ్ లెవెల్, బేస్ మెంట్ లెవల్ లలో కొనసాగుతు న్నాయన్నారు. వాటిని కూడా పూర్తి చేసుకునేలా లబ్ధిదారులకు మోటివేట్ చేస్తున్నామని, నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఇదే సరైన సమయం అని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో మిగతా ఇండ్ల నిర్మాణాలు ప్లాస్టరింగ్,



తలుపులు, కిటికీల బిగింపు దశల్లో ఉన్నాయని, వారికి కూడా డబ్బులు జమ అవుతున్నాయని, ఏ.ఈ. ఇచ్చిన సమాచారం మేరకు పక్షం రోజులలో మరో 20 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం అవుతున్నాయని ఆమె చెప్పారు. వాటిని లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు. అయితే ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని, ఈ ఆర్థిక సంవత్సరానికి కొన్ని ఇండ్లను మంజూరు చేశామని, వాటిలో కొంత మంది వివిధ కారణాలతో నిర్మాణాలను ప్రారంభించలేదని, వారి స్థానంలో మిగతా అర్హులైన వారికి కేటాయించడం జరిగిందని, వచ్చే ఆర్థిక సంవత్సరానికి కూడా మరికొన్ని ఇండ్లు మంజూరు అవుతాయని, దశల వారీగా అర్హులైన వారందరికీ ఇండ్లను మంజూరు చేస్తామని ఆమె పేర్కొన్నారు. రియల్ స్టేజ్ బేస్ మెంట్ లెవల్ అని, గ్రామం, మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి క్షేత్ర సాయి పర్యవేక్షణ చేస్తున్నామని, పంచాయతీ కార్యదర్శుల ద్వారా మీటింగ్ లు ఏర్పాటు చేసి గైడెన్స్ ఇస్తున్నామని, నిజానికి 5 లక్షలు రావడం దేశంలో ఎక్కడా లేదని ఇందిరమ్మ ఇండ్లకు మన రాష్ట్రంలో ప్రభుత్వం ఇస్తుందని, 5 లక్షలను సక్రమంగా వినియోగించుకోవాలని లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా ఎవరెవరికైతే ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయో వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలు, అలాగే శ్రీనిధి బ్యాంకు ద్వారా 50 వేల రూపాయలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఏది ఏమైనా, ఎలాంటి సమస్య ఉన్నా నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ లబ్ధిదారులందరికీ వాళ్ళ ఇండ్లను నిర్మించుకునేందుకు తోడ్పాటు అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్, గుండుమల్ తహసిల్దార్, ఎంపీడీవో, హౌసింగ్ ఏఈ, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ ప్రజావాణికి 22 ఫిర్యాదులు

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 17(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ప్రజావాణి కి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### జడ్జి సాయి మనోజ్

**నారాయణపేట నవంబర్ 17 (జనం సాక్షి):** చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనినారాయణపేట ప్రిన్సిపాల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ జడ్జి బి. సాయి మనోజ్ అన్నారు. సోమవారం అంబెడ్కర్ భవన్‌లో మైంటెనెన్సు,వెల్ఫేర్ అఫ్వా పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ ఆక్ట్ పైన విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సు లో జడ్జి బి. సాయి మనోజ్ మాట్లాడుతూ వెల్ఫేర్ అఫ్ పేరెంట్స్ సీనియర్ సిటిజన్స్ తమ హక్కులను తెలుసుకోవాలని మరియు అవసరమైనప్పుడు సహాయం తీసుకోవడం, పెద్దలు ఇంట్లో ఉన్న చిన్నవాళ్లకి గౌరవంగా ఎలా జీవించాలో తెలియచేయలీ అన్నారు. కుటుంబ బాధ్యత, గౌరవం, సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు ఉన్నాయి అని అన్నారు. వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేసి, ప్రత్యేక ఆసుపత్రి సౌకర్యాలు, వృద్ధాప్య సంరక్షణతో వైద్య సహాయం అందిం చాలి. తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007 అనేది భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ద్వారా ప్రారంభించబడిన ఒక చట్టం, ఇది తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమం కోసం మరింత ప్రభావవంతమైన ఏర్పాటును అందిస్తుంది. ఓల్డే హెూమ్, గవర్న మెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన, న్యాయ పరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహా యం ఎలా పొందాలన్నారు. న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్, డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మిపతి గౌడ్ శరణప్ప, డి.నర్సిములు,బి. కృష్ణయ్య గౌడ్ పీ.ఎల్.విస్ పాల్గొన్నారు.



## ఘనంగా ముదిరాజ్ మహా సభలను జరుపుకుందాం

### ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజ్



**నారాయణపేట నవంబర్ 17 (జనం సాక్షి) :**
"తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుక లను ఈ నెల 21న ఘనంగా జరుపుకుందామని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ సరాఫ్ అన్నారు.సోమవారం మహ సభల పోస్టర్ ను జిల్లా కేంద్రంలో విడుదల చేశారు.అలాగేప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా-ముదిరాజ్ ఆత్మగౌరవ ఎజెండా"మొట్టమొదటి సారి ముది రాజులే మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచమత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21, 2014 సంవత్సరంలో ఆవిర్భవించిందనీ తెలిపారు. తెలంగాణ ముదిరాజ మహ సభఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ప్రభుత్వంను మెప్పించి, ఒప్పించి తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాలలో గణనీయ మార్పులు తీసుకొనివచ్చిన సంఘం "తెలంగాణ ముదిరాజ్ మహాసభ".అన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రతి ముదిరాజ్ గుండెను తాకిందనీ అనటంలో ఎటువంటి సందేహం లేదు అన్నారు. గత 68 సంవత్సరాలకు భిన్నంగా 11 సంవత్సరాల ప్రయాణంలో సాధించినవి కొన్నయినా సాధించాల్సింది ఎంతో ఉందనీ అన్నారు. అందుకోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ముదిరాజుల ఎజెండాను బలంగా ముందుకు తీసుకొనిపో వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ సందర్భంగా ఎవరి గ్రామంలో వారు ప్రతి గ్రామంలో ఉదయం 9:00 గంటలకు ముదిరాజ్ జెండా ఎగురవేసి, నారాయణపేట జిల్లా కేంద్రంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న జిల్లా మత్స్య సహకార సంఘం కార్యాలయం వద్ద కు ఉదయం 11:00 చేరుకొని ముదిరాజ్ జెండా ఎగరవేయాలి సంబరాలు జరుపుకుందామని కోరారు. "తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ వేడుకలు" ప్రపంచ మత్స్యకా రుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుందామని పిలుపు నిచ్చారు.ప్రతి ముదిరాజులు హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజ్, పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బి.వెంకటయ్య , వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎం.కాంత్ కుమార్, జిల్లా ఆర్.టి.ఎ.మెంబర్ పోషల్ రాజేష్, ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షులు ఎం.రాము, పి.ఎ.సి.యస్. డైరెక్టర్ సంకలపూరం మల్లేష్, డాక్టర్ కాకర్ల భీమయ్య,పళ్ళ వెంకట్రాములు, బపన్ పల్లి పరమాత్మ, సంజీవ్ రిపోటర్, గొడుగు లక్ష్మణ్,సిరి, పాండు, ఓబణ్ణ , గబ్బర్ రాజు,నక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించండి



**కృష్ణ, నవంబర్ 17 (జనం సాక్షి) :** రైతులు వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి లబ్ది పొందాలని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు.సోమవారం కృష్ణ మండలం గుడెబల్లూర్ పరిధిలోని టై రోడ్, లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సబ్ సెంటర్ ను టైరోడ్ నందు అగ్రికల్చర్ ఆఫీసర్ సుదర్శన్ గౌడ్ తో కలిసి ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం బస్వరాజ్,మాజీ ఎంపీటీసీ నారాయణ, ఐ కేపి అధ్యక్షులు భారతమ్మ, విజయలక్ష్మి, గంగమ్మ,వి ఓ ఎ లు లింగప్ప, మహేందర్, క్రిష్ణ రైతులు గుండప్ప, నాగేశ్వర్ రావు, మహాదేవు, రమేష్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో నవంబర్ 17 జనంసాక్షి :** గోపాల్పేట మండలం తాడిపర్తి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు.రైతుల ధాన్యాన్ని లారీలకు ఎత్తిన తర్వాత వారికి ఎలాంటి సంబంధం ఉండదని ఎలాంటి సమస్యలున్న నిర్వాహకులు అధికారులు చూసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు లో డే రఘు,లోకా రెడ్డి,శివన్న, పిట్టల రవికుమార్, ధీరమల్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఆర్టిఏ మెంబర్ పోషల్ రాజేష్

**నారాయణపేట నవంబర్ 17 (జనం సాక్షి):** జిల్లా ఎస్పీ కార్యాలయంలో, ఎస్పీ వినీత్ ని ఆర్టిఏ మెంబర్ పోషల్ రాజేష్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు రవాణా భద్రత కార్యక్రమంలో పాల్గొంటూ ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకు ండా చూసుకోవాల్సిన బాధ్యత మీ పై కూడా ఉన్నదని సూచించడం జరిగింది. సంబంధిత అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి నెల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే రోడ్ సేఫ్టీ మీటింగ్ కు పాల్గొనాలని సూచించారు. ముఖ్యంగా జాతీయ రహదారి 167 రాయచూరు రోడ్డులో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతూ ఉంటాయి వాటి నివారణకు సంబంధిత అధికా రులు నిర్వహించే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలకు హాజరుకావాలని సూచించారు.



ప్రభుత్వ పాఠశాల మరియు ప్రైవేటు పాఠశాలల స్కూల్ బస్ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఇకముందు జరిగే రోడ్డు భద్రత కు సంబంధించిన అన్ని కార్యక్రమలలో పోలీసు శాఖ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇవ్వడం జరిగింది. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు మళ్లీ జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది అలాగే నారాయణపేట జిల్లాలోని రోడ్డు సైడ్ ఉన్న స్కూల్ దగ్గర రోడ్డు సేఫ్టీ కి సంబంధించిన సూచికలు ఏర్పాటు చేయాలని డిసెంబర్ 1 నుండిరాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు భద్రతావారోత్సవాల్లో ప్రతి స్కూలు పిల్లలకు రోడ్ సేఫ్టీ గురించి వ్యాసరచన పోటీలను నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా నారాయణపేటలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో రద్దీగా ఉండే ఏరియాలను గుర్తించాలని రోడ్డు భద్రతకు ఇబ్బందిగా ఉన్న సమస్యలను మా దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించడం జరిగింది. డిసెంబర్ 1నుండి రోడ్డు భద్రత వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అని ఆర్టీఏ మెంబర్ పోష ల్ రాజేష్ ఎస్పీ కి తెలిపారు.



## ఖిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకుకు భూమి పూజలు

**ఖిల్లా ఘనపురం, నవంబర్ 17, (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో సోమవారం ఐదు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి తేజ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించడం జరిగింది. కార్యదర్శి రవి తేజ రెడ్డి మాట్లాడుతూ మొదట చింతల లక్ష్మమ్మ, చిన్న పీరు శాంతమ్మ లా ఇళ్ల స్థలలో ముగ్గు వేసి ఆన్లైన్ ఫోటో తీసుకోవడం జరిగిందని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బ్యాంకుల పాస్ బుక్ లలో పేర్లు ఆధార్ కార్డు లా ప్రకారం సారి చుకోవాలని లేదంటే బిల్లులు వచ్చే సమయంలో సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది అని అన్నారు. పాత ఇంటి స్థలంలో నూతన ఇంటిని నిర్మించుకునే వారు లబ్ధిదారులు పాత ఇంటిని పూర్తిగా నెలమట్టం చేసి ఇంటి స్థలాన్ని లెవల్ చెయ్యాలని, కావున లబ్ధిదారులు గమనించగలరని తెలిపారు.

## ఇంటర్నేషనల్ కరాటే ట్రైనింగ్ సెమినార్

**- పాల్గొన్న గోపాల్ పేట్‌కు చెందిన కరాటే మాస్టర్లు**



**రేవల్లి, నవంబర్ 17 (జనంసాక్షి)**

హైదరాబాద్ విక్టరీ షో టోకాన్ కరాటే డోజో నందు ఇంటర్నేషనల్ కరాటే ట్రైనింగ్ సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో వనపర్తి జిల్లా గోపాల్ పేట్ కు చెందిన ఐదుగురు మంది కరాటే మాస్టర్లు 1. జే నిఖిల్ యాదవ్, 2. జస్వంత్, 3. పవన్ యాదవ్, 4. గణేష్ యాదవ్, 5. వాసుదేవ్ యాదవ్ ఈ శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. కటాస్, స్పారింగ్, నాంచాక్, కర్ర సాము ట్రైనింగ్ పొందడం జరిగినది. ఈ కార్యక్రమం స్టైల్ చీఫ్ కరాటే ఆర్. మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు విక్టరీ డోజో నందు నిర్వహించారు. ఈ శిక్షణలో తమ అమూల్యమైన ప్రతిభను కనబరిచినందు కు వారికి బ్లాక్ బెల్ట్ తోపాటు, సర్టిఫికెట్స్ ను ప్రధానం చేశారు. రాగిరి సురేందర్ కరాటే కోచ్ గోపాలపేటకు చెందిన మాస్టర్లు శిక్షణ పొంది బ్లాక్ బెల్ట్ గ్రేడ్ సాధించినందుకు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు వీరిని అభినందించారని మాస్టర్ రాగిరి సురేందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పరిసరాల పరిశుభ్రత.. ప్రదానం

**- మురికి కాలవలను శుభ్రం చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది**

**- పర్యవేక్షిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి గణేష్**

**చారకొండ, నవంబర్ 17(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ఇటీవల కురిసిన వర్షాలకు మురికి కాలువల్లో నీరు నిలిచి పోయి ప్రజలు దోమల బారిన పడకుండా మలేరియా,డెంగు వంటి రోగాలు రాకుండా గ్రామ ప్రధాన కార్యదర్శి గణేష్ ఆదేశాల మేరకు గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది మురికి కాల్వలను పూడిక తీస్తూ శుభ్రం పరుస్తూ,బ్లీచింగ్ పౌడర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ప్రధాన కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని ఆయన అన్నారు. పరిసరాలు శు భ్రంగా లేకపోతే దోమల బారిన పడి వ్యాధులకు గురవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది శేఖర్,వెంకటయ్య, అలివేలు,రాములమ్మ, చింతకుంట్ల రాములు తదితరులు ఉన్నారు.



## అయ్యప్ప మాలధారణ మహ భాగ్యం

**- అయ్యప్ప మాలధారణ చేపట్టిన కాకర్ల**

**నారాయణపేట నవంబర్ 17(జనం సాక్షి):**

కార్తీక మాసంలో శ్రీ అయ్యప్ప స్వామి మాల ధారణ చేపట్టడం ఎంతో ఉన్న సార్ధకమని మహ బాగ్యమని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకర్ల భీమయ్య అన్నారు. సోమవారం మోత్కపల్లి బల భీమా సేన స్వామి ఆలయంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కాకర్ల భీమయ్య 29వ పాదం పూజారి భీమాచార్య శ్రీనివా సాచారి చేతుల మీదుగా



అయ్యప్ప దీక్షను చేపట్టారు. అంతకుముందు దేవాల యంలో స్వామివారికి అభిషేకము అలంకరణ చేపట్టి మంగళహారతి నిర్వహించారు. .అనంతరం పూజారి శ్రీనివాసాచారి కాకర్ల భీమయ్యకు అయ్యప్ప మాల ధారణ చేశారు. ఈ సందర్భంగా 29వ పాదం కాకర్ల భీమయ్య మాట్లాడుతూ కార్తీక మాసంలో అయ్యప్ప మాల దీక్ష చేపట్టడం ఎంతో పుణ్యసార్ధకమని ఆయన అన్నారు. ఈ మాసంలో మాల ధరించడం మనసుకు ఎంతో సంతోషకరంగా ఉంటుందని ఆయన అన్నారు. అంతేకా కుండా అయ్యప్ప మాల వేసుకున్న ప్రతి స్వామి నియ మనిష్టలతో అయ్యప్పను పూజిస్తే ఎన్నో జన్మల పుణ్య సర్ధకమని ఆయన అన్నారు. అయ్యప్ప మాల వేసుకున్న స్వాములు ప్రతినిత్యం అయ్యప్పను స్మరిస్తూ పూజలు చేయడం తో అయ్యప్ప అనుగ్రహం వారిపై ఉంటుందని ఆయన అన్నారు. అయ్యప్ప మాల దీక్షలు ప్రతినిత్యం అయ్యప్పను స్మరించు కుంటూ పూజలు చేయడం ఎంతో పుణ్యం లభిస్తుందని ఆయన అన్నారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**- 21 ఫిర్యాదుల స్వీకరణ - జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్**

**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్17 (జనం సాక్షి):** మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని జిల్లా ఎస్పీ డి. జానకి తెలియజేశారు. ఈరోజు జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి మొత్తం 21 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారించి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావడం, వారి సమస్యలు సమర్థవంతంగా పరిష్కారం అవ్వడం పోలీసు శాఖ ముఖ్య బాధ్యత తెలిపారు.

## కృష్ణానదిలో చేప పిల్లల విడుదల



**- పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు**

**మానవపాడు, నవంబర్ 17 (జనం సాక్షి)**

అలంపూర్ నియోజకవర్గంలోని.. అలంపూర్ మండలం, గొందిమల్ల, క్యాతూర్ గ్రామాలలో కృష్ణానదిలో చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2025- 26 సంవత్సరానికి 100% రాయితీతో చేప పిల్లల విడుదల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ మత్సకారులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. బీసీలు సమాజంలో ఎదిగిన ప్పుడే బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం దక్కుతుందన్నారు.వలలు, బుట్టలు ఇతర వస్తువులు ఏమైనా వచ్చినాయ అంటే గ్రా మస్తులు రాలేదు అని తెలిపారు. ఇట్టి విషయంలో అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఎంపీడీఓ పద్మావతి,పంచాయతీ కార్యదర్శి జరీనా బేగం, మరియు మత్స్యశాఖ అధికారులు,జిల్లా అధ్యక్షులు గోపాల్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యాలయంలో ఏసీబీ దాడులు నిరంతరం కొనసాగాలి

**అద్దె భవనంలో వనపర్తి రిజిస్ట్రేషన్ కార్యాలయం**
**పార్కింగ్ స్థలం లేక అవస్థలు**
**రిజిస్ట్రేషన్లలో గందరగోళం**
**రిజిస్ట్రేషన్ ఆఫీస్ భూ భారతికి అనుసంధానం చేయాలి**
**ఒక రిజిస్ట్రేషన్ కోసం పడిగాపులు**
**బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ ఆరోపణ**

**వనపర్తి బ్యూరో నవంబర్17 జనంసాక్షి**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై అవినీతి నిరోధక శాఖ నిరంతరం దాడులు కొనసాగించాలని అడపాదడపా దాడులు చేయడం వల్ల ప్రయోజనం శూన్యమని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ ఆరోపించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఇటీవల అవినీతి నిరోధక శాఖ అధికారులు మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకు దాడులు చేసి సాధించింది ఏమీ లేదని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి శాఖ జరిపిన దాడులలో జరిగిన అవినీతిని ఏసీబీ అధికారులు బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వంతుకు గంతేస్తున్నట్లు రిజిస్ట్రేషన్ కార్యాలయాల పై ఎసిబి దాడులు చేయకుండా శాశ్వతంగా అవినీతి అక్రమాలను అరికట్టే విధంగా కృషి



చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయాలు అద్దె భవనంలో కొనసాగడం వల్ల ప్రతినిత్యం రిజిస్ట్రేషన్ ల కోసం వృద్ధులు, వికలాంగులు, కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరుగుతున్నారని ముఖ్యంగా వనపర్తి సబ్ రిజిస్టర్ కార్యాలయం కొత్తకోట రోడ్డు లో అద్దె భవనంలో కొనసాగుతుందని అది కూడా పై అంతస్తు లో కార్యాలయం ఉండడంవల్ల వృద్ధులు వికలాంగులు రిజిస్ట్రేషన్ ల కోసం కార్యాలయం మెట్లు ఎక్కలేక నానా అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో సొంత భవనం నిర్మాణం కోసం నాగవరం గ్రామ శివారులో గత టిఆర్ఎస్ ప్రభుత్వం స్థలం కేటాయించిందని అక్కడ కార్యాలయం నిర్మాణం పనులు జరుగుతున్నప్పటికీ కొంతమంది రాజకీయం చేసి ప్రజలకు అందుబాటులో లేదని రిజిస్ట్రేషన్ ల కోసం వచ్చే ప్రజలు డబ్బులతో వస్తారని అందుకే ఈ కార్యాలయం నిర్మాణం రద్దు చేయాలని డిమాండ్ చేయడంతో ప్రస్తుతం వనపర్తి సబ్ రిజిస్టర్ కార్యాలయం పనులు మధ్యలో నిలిపివేశారని ఆరోపించారు.

సొంత రిజిస్ట్రేషన్ నూతన భవనాల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలుపంపించాలని ఆయన డిమాండ్ చేశారు. వనపర్తి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లలో జరుగుతున్న జాప్యం వెంటనే పరిష్కరించాలని ఒక్కొక్క రిజిస్ట్రేషన్ కోసం మూడు నాలుగు సార్లు కార్యాలయం వెళ్ళవలసి వస్తుందని ఆయన అన్నారు. కంప్యూటర్ లో సరైన పత్రాలు డాక్యుమెంట్స్ కనిపించకపోవడం వల్ల నమూనాలు కూడా సక్రమంగా లేకపోవడం వల్ల ప్రజలు రిజిస్ట్రేషన్ ల కోసం పడిగాపులు కాస్తూ కాళ్లు అరిగే విధంగా తిరుగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయంలో వెంటనే రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని జాతకం లేకుండా రిజిస్ట్రేషన్ కొనసాగించాలని కార్యాలయానికి వస్తున్న ప్రజల సౌకర్యార్థం వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చే రిజిస్ట్రేషన్ శాఖ పైన నిర్లక్ష్యం వహిస్తుందని రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ప్రక్షాళన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# దుబాయిలో ఆకునూరు వాసి గుండెపోటుతో మృతి



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 17 :** చేర్యాల మండలంలోని ఆకునూర్ (కాశెగుడిసెల) గ్రామానికి చెందిన షేక్. మదర్ (32) పొట్టకూటి కోసం గత పది సంవత్సరాలుగా దుబాయిలో కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం రాత్రి గుండెపోటుకు గురై అకస్మాత్తుగా మరణించాడు. గత కొద్ది రోజుల క్రితం గుండె నొప్పి రావడంతో అక్కడే ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. మదర్ మృతితో కాశ గుడిసెల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహం మరో 3రోజుల్లో స్వగ్రామానికి చేరుకుంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతునికి తల్లిదండ్రులు, భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

# ఘనంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు

**కార్తీక మాసం సందర్భంగాఅమ్మవారికి ప్రత్యేక పూజలు**



**టేక్మాల్, నవంబర్ 17 (జనం సాక్షి)**
టేక్మాల్ మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో సోమవారం ఘనంగా సామూహిక సత్య నారాయణ వ్రతాన్ని పూజారి నూతి శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు ఆలయ ఆవరణలో సాంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. వ్రతంలో భాగంగా గణపతి పూజ, కలశస్థాపన, వ్రత కథా ప్రవచనం, భజన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామానికి చెందిన నాగులపల్లి వంశస్తుల ఆధ్వర్యంలో జరిపించారు. ఈ వ్రతంలో సుమారు 30 మంది దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం నాగులపల్లి మమత,నారాయణలు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందచేసి, వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# ఇసుక ట్రాక్టర్లు సీజ్



**రాజాపూర్, నవంబర్ 17(జనంసాక్షి) :**
రాజాపూర్ పోలీసు కానిస్టేబుల్లు, సత్యనారాయణ, కిరణ్ భార్గవ్ రాయపల్లి, ముదిరెడ్డి పల్లి, నందిగామ గ్రామాల్లో సోమవారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో, ముదిరెడ్డి పల్లి రైల్వే బ్రిడ్జి క్రింద ట్రాక్టర్‌లో దుందుభి వాగు నుండి దొంగతనంగా ఇసుకను తరలిస్తుండగా కానిస్టేబ ల్లు సత్యనారాయణ, కిరణ్ భార్గవ్ పట్టుకొని డ్రైవర్ పాలుకొండ శివను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలిస్తుండగా, ముదిరెడ్డి పల్లి గాంధీ చౌక్ దగ్గర ట్రాక్టర్‌లో నెంబర్ లేని ట్రాలీ లో శంకర్పల్లి రాజు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొన్నారు. అలాగే ఒక జెసిబి నికూడా పోలీస్ స్టేషన్ కు తరలించి డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివానందం తెలిపారు.



# పుస్తకాల పఠనాన్ని అలవాటు చేసుకోవాలి

**జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు విశేష స్పందన**
**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 17 (జనం సాక్షి)**
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సారథ్యంలో సోమవారం క్విజ్, వ్యాస రచన పోటీలను సందడిగా నిర్వహించారు. గ్రంథాలయ శాస్త్రం, పుస్తక పఠన ప్రాధాన్యం, చదివే అలవాటు పెంపు, ఉత్తమ చదువరి ప్రోత్సాహకం వంటి విషయాలపై విద్యార్థులను ప్రోత్సహిస్తూ పోటీలు నిర్వహించడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా నిలిచింది. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, సరస్వతి దేవి, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు పుష్పమాలలు అర్పించి, అనంతరం గ్రంథాలయ ప్రతిజ్ఞతో వారోత్సవాల ప్రారంభోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయ ప్రతిజ్ఞ తో కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రంథాలయంలో లభించే అన్ని రకాల పుస్తకాలను చిన్నారుల నుండి సీనియర్ సిటిజెన్స్ వరకు అందరూ చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. ముద్రిత గ్రంథాలతో పాటు డిజిటల్ గ్రంథాలయాలు ఆధునిక కాలంలో అత్యంత ప్రాముఖ్యమని, వాటిని



అభివృద్ధి చేయడానికి సి.యస్.ఆర్ నిధుల సహకారం అందించే దిశగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గ్రంథాలయం అందిస్తున్న సేవలు, పాఠకుల అవసరాలు, అభివృద్ధి చేయవలసిన అంశాలపై వివరణాత్మకంగా గ్రంథాలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు.పోటీల్లో పాల్గొన్న వివిధ విద్యాసంస్థల విద్యార్థులను అభినందించిన కలెక్టర్, పోటీ పరీక్షల పుస్తకాలు మాత్రమే కాకుండా నవలలు, సాంస్కృతిక గ్రంథాలు, అకాడమీ పబ్లికేషన్లు, పత్రికలు తదితరాలను చదివే మంచి అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శోభారాణి, వరలక్ష్మీ, సావిత్రి, కృష్ణమూర్తి, నాగరాజు తదితరులతో పాటు అనేకమంది పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పదోన్నతి బాధ్యతా పెంచుతుంది

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 17(జనం సాక్షి):** పదోన్నతి విధుల పట్ల ఉత్సాహాన్ని పెంచడంతో పాటు విధి నిర్వహణలో మరింత బాధ్యతను పెంచుతుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు.జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులుకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీ నూతనంగా పదోన్నతి పొందిన ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్‌కి పట్టీలు తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదోన్నతి ఉత్సాహంతో పాటు విధుల పట్ల మరింత బాధ్యతను పెంచుతోందని భవిష్యత్ లోనూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హూల్ హాక్ పాల్గొన్నారు.



# పైరవీలకు తావు లేకుండా పోలీసులను సంప్రదించండి

జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 17 ( జనం సాక్షి ): పైరవీలకు తావు లేకుండా ప్రజలు నేరుగా పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా నలుదిశల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి వివరించారు. మొత్తం 09 ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులు, పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలకు తక్షణ ఆదేశాలు



జారీ చేశారు. కొన్ని ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తగిన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి జోక్యం లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలి. చట్టబద్ధమైన మార్గంలోనే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. ప్రజల భద్రతను కాపాడటం, వారితో మరింత దగ్గరగా ఉండటం మా ప్రధాన బాధ్యతని అన్నారు.అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వేగవంతమైన పరిష్కారం అందిస్తున్నామని తెలిపారు.



## మండల ప్రజావాణిలో ప్రొబేషనల్ డిప్యూటీ కలెక్టర్ అనుమిత్ర

**రాజాపూర్, నవంబర్ 17(జనంసాక్షి) :** మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రొబేషనల్ డిప్యూటీ కలెక్టర్ అనుమిత్ర పాల్గొనడం జరిగింది. అనంతరం రాజాపూర్ లోని అంగన్వాడి సెంటర్, ప్రైమరీ స్కూల్ మిడ్ డే మీల్స్ ఎలాంటి మెను పెడుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నర్సరీ, పల్లె ప్రకృతి వనము, ఇందిరమ్మ ఇండ్ల ఆన్లైన్ పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌తో పాటు తహశీల్దార్ రాధాకృష్ణ, ఎంపీడీఓ విజయలక్ష్మీ, ఎంపీఓ వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభాకార్యాలయల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**ఖిల్లా ఘనపురం, నవంబర్, 17(జనం సాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రం లో పాలు శుభాకార్యాలయల్లో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి స్థానిక మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి పార్టీ సినియర్ నాయకులు మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్ కుమారుడు పవన్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఓ కల్యాణ మండపంలో మాజీ వార్డు సభ్యులు కాట్రోజ్ శరత్ కుమార్తె పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వాదించారు. ఆయన వెంట నాయకులు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, మాజీ ఎం. పి.పి. కృష్ణ నాయక్, గోపాల్,మాజీ సర్పంచ్ వెంకటరమణ, అక్కొరీ వెంకటేష్, గొడుగు సత్యం, బుచ్చి బాబు గౌడ్, చిన్న ఆంజనేయులు,పెద్ద అంజి,ప్రతాప్, నందిమల్ల అశోక్, సుగురు రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

**సదాశివపేట నవంబర్17 (జనం సాక్షి)**

సదాశివపేట పట్టణానికి చెందిన తాహీరా బేగం అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ని కలవగా వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ కింద రూ.2 లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించారు. ఈ మేరకు సోమవారం రూ 2 లక్షల ఎల్ఓసిని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబీకులకు చింతా ప్రభాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కు ఏ కష్టం వచ్చినా తమ సహాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖమీల్ , బిఆర్ఎస్ మండల యువత అధ్యక్షుడు నరేష్ గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మల్దకల్ నవంబర్ 17 (జనంసాక్షి)**

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఇందిరమ్మ పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చాలా మంచి నిర్ణయం అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు వసతి కల్పిస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి పేద లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు విడతల వారీగా లబ్ధిదారులకు నేరుగావారి బ్యాంకు ఖాతాలో వేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఇంది రమ్మ ఇండ్ల పట్టాలు సద్దలోని పల్లి గ్రామ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ వో ఆంజనేయ రెడ్డి, నాయకులు తూము కృష్ణారెడ్డి, సద్దలోనిపల్లి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ యం. రామకృష్ణ,మాజీ ఉపసర్పంచ్ రామ్ గోపాల్, బి.కె రామ కృష్ణ, గంటిల రామ్ గోపాల్,బంట్రోతు రామకృష్ణ, గంటిల జయరాములు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఒరిగిన విద్యుత్ స్తంభం

- పట్టించుకోని విద్యుత్ అధికారులు



**సదాశివపేట నవంబర్ 17(జనం సాక్షి)**

పట్టణంలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో విద్యుత్ స్తంభం ప్రమాదభరితంగా ఒరిగి తీగలు వేలాడుతున్నప్పటికీ విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదు. రాఘవేంద్ర నగర్ కాలనీ గుండం బావి సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభం ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. కాలనీ కి వచ్చి పోయే ప్రజలతోపాటు పిల్లలు నిత్యం తిరిగే వీధిలో స్తంభం ఇలా ప్రమాదకరంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై విద్యుత్ ఏఈ సహా సిబ్బందికి సమాచారం ఇచ్చినప్పటికీ వారు స్పందించడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## అమరవాయిలో సకల దేవత అఖండ హరినామ సంకీర్తన

**మల్దకల్ నవంబర్ 17 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలోని శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం సకల దేవత అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమై మంగళవారం ఉదయం 8 గంటల వరకు జరుగుతుంది.ఏకహా కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా భజన బృందాల వారికి సమస్త భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ప్రతి సంవత్సరం కార్తీకమాసం చివరి వారంలో కార్య క్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భజన భక్తామండలి వారు గ్రామస్తులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనాలని రైతుల ధర్నా

**పత్తి కొనుగోలు నిబంధనలు సడలించాలి - మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**



**మగనూర్ నవంబర్ 17 (జనం సాక్షి)**

స్ట్రైక్ పేరుతో మధ్యాహ్నం నుండి పత్తి కొనుగోలు బంద్ చేసిన బసవేశ్వర కాటన్ మిల్ యజమాని దీంతో మిల్లు ముందు పత్తి రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. స్లాట్ బుక్ చేసుకొని పత్తి లోడుతో మిల్లుకు వచ్చిన రైతులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.వెంటనే తెచ్చిన పత్తిని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకొని అక్కడికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి రైతులతో కలిసి అంతర్రాష్ట్ర రహదారిపై రెండు గంటల పైగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పత్తి కొనుగోలు విషయంలో సిసిఐ విధించిన నిబంధనలను సడలించాలని డిమాండ్ చేశారు. అసలే దిగుబడి తగ్గి నష్టాల్లో ఉన్న రైతులను నిబంధనల పేరుతో మరింత ఇబ్బంది పెట్టడం సరికాదని అన్నారు. వెంటనే రైతుల పత్తి కొనుగోలు చేసి న్యాయం చేయాలని కోరారు. రైతులకు మద్దతుగా బిజెపి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, ప్రధాన కార్యదర్శి దండు రాఘవేంద్ర ధర్నాలో పాల్గొన్నారు, ధర్నా చేయడంతో రహదారికి ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచి పోయాయి, దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సిసిఐకు సంబంధించిన అధికారులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్ర మంలో మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహా గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, రైతులు వెంకటేష్, రాఘవరెడ్డి, బస్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 103 ఏళ్ల వృద్ధురాలు మృతి

**అల్లాదుర్గం నవంబర్ 17 (జనంసాక్షి)**



అల్లాదుర్గం గ్రామానికి చెందిన తాండ్లే ఇందిరబాయ్ (103) వృద్ధురాలు సోమవారం మృతి చెందింది. వంద ఏళ్లు దాటిన ఆరోగ్యంతో ఉందని కుటుంబ సభ్యులు చెప్పారు. చెవులు వినపడతాయని, కండ్లు బాగానే కనపడేవన్నారు.అకస్మాత్తుగానే చనిపోయినట్లు వారు తెలిపారు. వందేళ్లు దాటి మృతి చెందిన వృద్ధురాలు ఇందిరబాయ్ చూసేందుకు బంధువులు, గ్రామస్తులు తరలివచ్చారు.

# ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లేకుండా వేగంగా పరిష్కరించండి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి బ్యూరో నవంబర్17 జనంసాక్షి**

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్,ఎమ్మెల్యే, మాట్లాడుతూ జిల్లా ప్రజావాణి సహ సీఎం ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదులు, ఇంచార్జి మంత్రి నుండి వచ్చే దరఖాస్తులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 31 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణిలో స్థానిక శాసన సభ్యులు తూడి



మేఘా రెడ్డి సైతం పాల్గొని పరిశీలించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు పాల్గొన్నారు.

**పోలీస్ ప్రజావాణిలో 15 ఫిర్యాదులు**

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 17 (జనం సాక్షి)**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 15 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు కి ఫిర్యాదులు అందించారు. బాధితులు అందజేసిన ప్రతి ఫిర్యాదుపై జిల్లా ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు



తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అలగే అక్కడే ఉన్న డి. ఎస్పీ మొగిలయ్య, శాంతి నగర్ సర్కిల్ అధికారులకు ఆయ పరిధిలో నీ ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకు న్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా పోలీస్ అధికారుల పనీతిరు ఉండాలని అన్నారు. ప్రజావాణిలో మొత్తం 15ఫిర్యాదులకు భూ వివాదాలకు సంబందించి 6,కుటుంబ తగాదాలకు సంబందించి 1,గొడవలకు సంబంధించి - 2,ఇతర అంశాలకు సంబంధించి 6 పిర్యాదులు వచ్చాయని ఎస్పీ తెలిపారు.

## ప్రజాసేవే మా లక్ష్యం : జిల్లా ఎస్పీ

**వనపర్తి బ్యూరో నవంబర్ 17 జనంసాక్షి**

వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 10మంది ఫిర్యాదు దారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యా దుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదు దారులకు న్యాయం జరుగు తుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదు దారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## వయో వృద్ధుల చట్టంపై విస్తృత అవగాహన కల్పించాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 17(జనం సాక్షి):** వయో వృద్ధుల చట్టంపై అధికారులు క్షేత్రస్థాయిలో సంపూర్ణ అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వర్, శ్రీను అన్నారు. వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో అధికారులకు సీనియర్ సిటిజన్ యాక్ట్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజనులకు కొన్ని హక్కులు ఉన్నాయని, వాటిపై గ్రామ స్థాయిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. వృద్ధులను పట్టించుకోకుండా, నిర్లక్ష్యం చేస్తే ఆర్డీఓ కు ఫిర్యాదు చేయ వచ్చని, అలా ఫిర్యాదు చేసిన మూడు నెలల్లో ఆయా వృద్ధులకు న్యాయం జరుగుతుందని వారు భరోసా ఇచ్చారు. దూర ప్రాంతాలకు చెందిన వృద్ధులు జిల్లా కేంద్రానికి వచ్చే అవసరం లేదని ఎల్డర్ లైన్ 14567 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలను చెప్పినా వారి ఫిర్యాదును పరిగణ లోకి తీసుకుంటారన్నారు. తల్లిదండ్రులను పట్టించుకోని వారు ఒకవేళ తల్లిదండ్రి ఆస్తి గానీ, భూమి గాని అనుభవిస్తుంటె వారి ఆస్తి,భూమి హక్కులను రద్దు చేసి తిరిగి వృద్ధులైన తల్లిదండ్రుల పేరిట మళ్ళీ రిజిస్ట్రేషన్ చేయించే అధికారం కలెక్టర్ కు ఉంటుందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్స్ యాక్ట్ పై మారుమూల ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని వారు అధికారులను ఆదేశించారు. అలాగే మంగళ వారం డ్రగ్స్ నిషేధం పై విద్యార్థులచే సామూహిక ప్రతిజ్ఞ చేయాలని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ ప్రతిజ్ఞ చేసి ఫోటోలు పంపించాలని డీడబ్ల్యూ వో కార్యాలయ ఉద్యోగి సాయి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వినియోగంలోకి వనపర్తి పాత బస్టాండు

- ప్రారంభించిన రీజనల్ మేనేజర్ సంతోష్ కుమార్

**వనపర్తి బ్యూరో నవంబర్ 17 (జనంసాక్షి)**

వనపర్తి పాత బస్టాండ్ ప్రజలకు సోమవారం అందుబాటులోకి వచ్చింది. మహబూబ్నగర్ ఆర్.ఎం.సంతోష్, వనపర్తి డి.ఎం దేవేందర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు.కొత్త బస్టాండ్ ప్రారంభమైనప్పటి నుండి పాత బస్టాండ్ నిరుపయోగంగా ఉండడంతో ప్రజలు వినతి మేరకు వినియోగంలోకి తెచ్చినట్లు ఆర్ఎం తెలిపారు. నిరుపయోగంగా ఉన్న పాత బస్టాండు ఉపయోగంలోకి రావడంతో ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలి

- మేనేజర్ విజయ్ కుమార్

**కృష్ణ, నవంబర్ 17 (జనం సాక్షి):** ప్రజలు బ్యాంక్ సేవలను వినియోగించు కోవాలని కృష్ణ ఎస్‌బిఐ మేనేజర్ విజయ్ కుమార్ అన్నారు. సోమవారం కృష్ణ మండలం కేంద్రంలో ఎస్‌బిఐ బ్యాంక్ బ్రాంచిని మ్యానేజర్ విజయ్ కుమార్, ప్రత్యేక పూజలతో, ప్రారంబించారు. ఈ సందర్భంగా ప్రజలకు బ్యాంక్ సేవలను అందుబాటులోకి తీసుకు రావడం కోసమే బ్రాంచి నీ ప్రారంభించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





## కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయిస్తే గిట్టుబాటు ధర

**మాగనూర్ నవంబర్ 17 (జనం సాక్షి)**

రైతులు వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి గిట్టుబాటు ధర బోనస్ లబ్ది పొందాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నర్సింహా రెడ్డి అన్నారు. సోమవారం మాగనూర్ మండలం కొల్పూర్‌లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం బస్తాలు లారీలలో మిల్లుకు తరలించారు . ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ కొనుగోలు కేంద్రం ఇంఛార్జి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ రవీందర్ రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

- డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేసిన మధు కుమార్

**మానవపాడు, నవంబర్ 17 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా, ఉండవెల్లి మండల పరిధిలో మారమునగాల, ప్రగటూరు, శేరుపల్లి, తక్కశిల, కంచుపాడు, చిన్న అందాలపాడు, తదితర గ్రామాలకు బస్సు సర్వీసులు నడపాలని ఎస్సిడబ్ల్యూసి సంఘతాన్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా జనరల్ సెక్రెటరీ, యం మధు కుమార్ అధ్యక్షతన గద్వాలలోని ఆర్టీసీ డిపో మేనేజర్ సునీతను కలిసి బస్సులను గ్రామాలకు నడిపించాలని వినతి ప్రతిపత్రం సోమవారం అందజ శారు. బస్సు సర్వీసు లేకపోవడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, ఇతరులు ఇబ్బందులు పడుతున్నారని, మహాలక్ష్మి పథకానికి మహిళలు దూరమవుతున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందజేయగా, డిపో మేనేజర్ జి సునీత సానుకూలంగా స్పందించిందని అతి త్వరలోనే ఉండవల్లి మండల గ్రామాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని మధు కుమార్ అన్నారు. స్పందించిన డిపో మేనేజర్ కు మండల ప్రజల తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు.



## పారదర్శక పాలన కోసమే ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 17 (జనం సాక్షి):**
పారదర్శక పాలన కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని... ప్రజలు వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యాలయానికి జిల్లాలో వివిధ ప్రాంతాలనుంచి ప్రజలు వచ్చి నేరుగా దరఖాస్తులు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం 76 దరఖాస్తులు జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అందులో భూ భారతి 36,ఇందిరమ్మ ఇండ్లు8,పింఛన్లు7, ఇతర 25 ,తో మొత్తం 76 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. స్వీకరించిన దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు డిఆర్ఓ భుజంగరావు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య

**సంగారెడ్డి, నవంబర్ 17 (జనం సాక్షి)**
వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం సోమవారం సంగారెడ్డి లోని గ్రేస్ వృద్ధాశ్రమాన్ని తనిఖీ నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ వృద్ధుల పట్ల చిన్న చూపు చూడకుండా వాళ్ళ, బాగోగులు చూసుకుంటూ వారిని గౌరవంగా చూడాలి అన్నారు. న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించాలని సూచించారు. ఈ తనిఖీలో గ్రేస్ వృద్ధాశ్రమము అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- మెదక్ సిడిపిఓ వెంకటరమణమ్మ




**మెదక్, నవంబర్ 17 (జనం సాక్షి):**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మెదక్ జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా అన్ని శాఖల అధికారులు సమిష్టిగా తీర్చిదిద్దాలని ఐసిడిఎస్ మెదక్ ప్రాజెక్టు సిడిపిఓ వెంకటరమణమ్మ అన్నారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం డబ్ల్యూడిసిడబ్ల్యు (మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ) ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, పిల్లలు అభివృద్ధిపై అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ శ్రీనివాసాచారి హాజరై మాట్లాడుతూ విద్యతో ఎంతో ఉన్నతంగా రాణించవచ్చని తల్లిదండ్రులకు తెలియపరచాలన్నారు. బాల్య వివాహాలు జరిపినట్లైతే చట్టప్రకారం శిక్షార్హులవుతారని తెలియపరచడం ద్వారా బాల్యవివాహాలు అరికట్టవచ్చు అన్నారు. మెదక్ సిడిపిఓ వెంకటరమణమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిగితే అంగన్వాడీ, ఆశా, పంచాయతీ కార్యదర్శులదే బాధ్యతని హెచ్చరించారు. జిల్లాను బాల్యవివాహాలు జరగని జిల్లాగా మార్చాలని తెలిపారు. పిల్లలందరూ బడిలో ఉండాలన్నారు. పిల్లల చేత పనిచేయడం నేరమని తెలిపారు. కిశోర బాలికలకు సంబంధించిన వివరాలు బి ఎల్ ఓల వద్ద ఉండాలన్నారు. కిషోర్ బాలికలు ఎక్కడ చదువుతున్నారు, ఏం చదువుతున్నారు, ఏం చేస్తున్నారు అన్న విషయం తప్పనిసరిగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, ఎంపీ ఓ కృష్ణవేణి, ఎంఈఓ సత్యనారాయణ రాజు, ఏపిఎం లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ శశికళ, చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ గంగాధర్, విజన్ ఎన్జీవో కోఆర్డినేటర్ రాజు, శైలజ, అంగన్వాడి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన

- గజ్వేల్ ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్, చేర్యాల ఎస్సై నవీన్

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 17:**
చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై నిరేష్, చేర్యాల ఎస్సై నవీన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు వాహన యజ మానులు సరదా కోసం పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం దుఃఖసాగరంలో మునిగిపోతుం దని తెలిపారు. సరదా ఎప్పుడు కూడా విషాదంగా మిగల వద్దన్నారు. మోటార్ సైకిల్ వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందని, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో గజ్వేల్



ట్రాఫిక్ ఎస్సై నిరేష్, చేర్యాల ఎస్సై నవీన్, సిబ్బంది , కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## సర్వీస్ రోడ్ లేక ప్రయాణికుల ఇబ్బందులు

బొందలను తొలగించి నిర్మాణ పనులు చేపట్టాలని
సదాశివపేట ఎమ్మార్వో కు వినతి పత్రం
బిజెపి మండల అధ్యక్షుడు కర్ణం ఆదిత్య



**సదాశివపేట నవంబర్17 (జనం సాక్షి) :** సర్వీస్ రోడ్ నిర్మాణానికి అడ్డంగా ఉన్న బొందలను తొలగించి నిర్మాణ పనులు చేపట్టాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కర్ణం ఆదిత్య అన్నారు. సోమవారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో పెద్దాపూర్ గ్రామంలో సర్వీస్ రోడ్డు ను నిర్మించాలని తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కర్ణమాదిత్య మాట్లాడుతూ.. పెద్దాపూర్ గ్రామంలో సర్వీస్ రోడ్ లేక గ్రామ ప్రజలు, విద్యార్థులు యువకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సర్వీస్ రోడ్ నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. 2018 సంవత్సరంలోనే ఆర్డర్స్ వచ్చిన ఇప్పటివరకు సర్వీస్ రోడ్ సమస్య పరిష్కరించకుండా స్థానిక కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులకు కొమ్ముకాస్తూ ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. 15 రోజులలో ఈ సమస్యను పరిష్కరించాలని లేదంటే జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని ప్రభుత్వా నికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు సత్యనారాయణ గౌడ్, మహేష్ గౌడ్, అంబదాస్, ప్యాలారం జగన్నాథం, జంజీరాల విజయ్ కుమార్ ,మండల ప్రధాన కార్యదర్శి నామ హరీష్, ఉక్కీస భరత్ యాదవ్, మండల పార్టీ నాయకులు శ్రీకాంత్, విటల్, రమేష్, కాశీనాథ్, ప్రశాంత్, లక్ష్మణ్, నాగరాజ్, సుభాష్ ,దుర్గారాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రశాంత్, రాజిరెడ్డి, శ్రీకృష్ణ ,నర్సింలు, చంద్రశేఖర్, అరవింద్, రవి, సాకేత్, స్నేహిత్, సాయి ,చరణ్, అనిల్ పాల్గొన్నారు.

# కౌమార దశ పిల్లల ప్రవర్తన మార్పుపై స్పెషల్ డ్రైవ్

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 17 (జనం సాక్షి):**
రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా జిల్లా శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కౌమారదశ పిల్లల ప్రవర్తనలో మార్పుపై ఒక నెల రోజులపాటు (14 నవంబర్ నుంచి...14 డిసెంబర్ వరకు ) స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశం కౌమార దశలో ఉన్న బాలబాలికల వారి మానసిక ప్రవర్తన, ఆరోగ్యంపై అవగాహన ,అనుకూల ప్రతికూల మార్పులు, ఒత్తిడి, ఆత్మవిశ్వాసం, విద్యపై అవగాహన, ఇలాంటి కార్యక్రమాలపై జిల్లా స్థాయిలో అవగాహన కల్పించబడుతుందన్నారు. కౌమార దశ పిల్లల్లో భయం , వ్యాకులత, అసమర్థత, నిర్లక్ష్యం లాంటివి విడనాడి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మన మెదక్ జిల్లాలో నిర్వహించడం ఈ జిల్లాలోని కౌమార దశ పిల్లలకు ఒక గొప్ప అవకాశంగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కౌమారదశ విద్యార్థులకు, కౌమారదశ పిల్లల తల్లిదండ్రులు ఎలాంటి సమస్యలు ఉన్న కౌన్సిలింగ్ కోసం 9491098181 అనే టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హేమా భార్గవి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిస్టులు

**జర్నలిస్టుల వృత్తి కత్తి మీద సాము లాంటిది**
**ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం**
**మునిపల్లి మాజీ జెడ్పిటిసి మీనాక్షి**
**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్**





**సంగారెడ్డి, నవంబర్ 17( జనం సాక్షి)**
ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని మునిపల్లి మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ పేర్కొన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని పోల్కంపల్లి - ఖమ్మం పల్లి శివారులో గల పి ఎస్ ఆర్ గార్డెన్ లో జాతీయ జర్నలిస్టు దినోత్సవాన్ని పురస్కరించుకొని మునిపల్లి మండల జర్నలిస్టులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు 'జనం సాక్షి' స్టాఫ్ రిపోర్టర్ మల్లేశం, విట్టల్ ఈనాడు, చోటుమియా, అంజయ్య, తెలంగాణ భుజంగం, లక్ష్మణ్, ఇర్ఫాన్, ఆంజనేయులు, మల్లేశం, థామస్ నర్సింలు, సురేష్, నర్సింలు, శ్రీను, రాజు వీరేశం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని కథనాలు రాయడంలో జర్నలిస్టులు ముందుంటారన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వారి పాత్ర కీలకమన్నారు. నేడు సోషల్ మీడియా ప్రభావం ఉన్నప్పటికీ పత్రికలకు మాత్రం ఆదరణ తగ్గలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు పరిశరామ్ గౌడ్, గడ్డం భాస్కర్, బోడపల్లి రామకృష్ణ, బాగున్న , తాటిపల్లి మల్లేశం, బక్కన్న, జంషీద్, నవీన్ కుమార్, అప్సర్, రాజకుమార్ దయాకర్ పాల్గొన్నారు.

# మంజూరు అయిన ప్రతీ ఇల్లు నిర్మించాలి

**స్పెషల్ డ్రైవ్ తో పూర్తి చేయండి**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**టేక్మాల్, నవంబర్ 17 (జనం సాక్షి)**
నిరుపేదలకు కనీస నివాస గృహం ఉండాలన్న సంకల్పం తో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు జిల్లాలో వంద శాతం త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. టేక్మాల్ మండలంలో పర్యటించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ అంశం పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల వారీగా ఇంకా నిర్మాణాలు ప్రారంభించకుండా ఉన్న వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాలో ఇంది రమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సుమారు 55 కోట్ల రూపాయల బిల్లుల చెల్లింపు పూర్తి అయిందన్నారు. 2,439 ఇందిరమ్మ ఇండ్ల బేస్మెంట్ పూర్తి చేశారని, 944 గోడలు పూర్తి చేశారని,673 స్లాబుల స్థాయిలో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 24 ఇండ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయని, ఇప్పటికీ 15 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించడం జరిగిందన్నారు. నిరుపేదలకు పక్కా ఇల్లు ఉండాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకువచ్చిందని జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పురోగతి వేగం పెంచాలన్నారు. మంజూరు అయిన ప్రతీ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సి ఒదేనని కలెక్టర్ స్పష్టం చేశారు అసలు ఇంకా ఎందుకు నిర్మాణం చే పట్ట లేదో అధికారులు క్షేత్ర స్థాయి లోకి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు ఏమైన ఉంటే తెలుసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూ రు అయ్యి ఎవరైనా ఇంకా మొదలు పెట్టని వారి ఇండ్లు రద్దు చేసి ,అవసరం ఉన్న లబ్ది దారులకు ఇవ్వాలని హౌసింగ్ అధికారులకు సూచించారు. మార్కింగ్ చేసినప్పటికీ ఇంకనూ బెస్మెంట్ నిర్మాణం చేయని లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్య లను తెలుసుకొని ఆ నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు ఎంపీడీవో రియాజుద్దీన్, పంచాయతీ కార్యదర్శి రాకేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

**- సిఐటియు నాగేశ్వరరావు**



**పటాన్చెరు నవంబర్ 17(జనం సాక్షి)**
ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో పటాన్చెరు ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పైన ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ ను కలసి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ లో పనిచేసే కాంటాక్ట్ కార్మికులకు కేవలం 12 వేల రూపాయలను వేతనం వస్తుందని, గత 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు చాలీచాలని జీతాలతో బ్రతకవలసి వస్తుందని అన్నారు. కార్మికుల జీతాలలో పిఎఫ్ కట్ అవుతున్న, ప్రభుత్వం గానీ కాంట్రాక్టర్ వైపు నుంచి గాని డిపాజిట్ కావడం లేదని అన్నారు. కార్మికులకు నేటి వరకు ఎలాంటి జాతీయ సెలవులు అమలు కావడం లేదు అన్నారు. హెల్త్ ఇన్స్పెక్టర్ జోక్యంతో హాస్పిటల్ వర్కర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని ఆరోపించారు. కార్మికులకు విశ్రాంత గదులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్, ప్రభాకర్, అరుణ, శివశంకర్, గోపాల్, లక్ష్మి లు పాల్గొన్నారు.



## కడవేరుగులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- 20 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై విద్యార్థులు**

**చేర్యాల(జనంసాక్షి) నవంబర్ 17 :** చేర్యాల మండలం కడవేరుగు జడ్పీహెచ్ఎస్ 2004-2005 సంవత్సరపు పదవ తరగతి పూర్వ విధ్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం స్థానిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి బోధించిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గతంలో బోధించిన పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. భవిష్యత్తులో మీరు ఎంచుకున్న రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలని, మీ యొక్క ఆత్మీయ కలయిక ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దోహదపడాలని కోరారు. 20 సంవత్సరాల తర్వాత ఒకచోట కలుసుకున్న స్నేహితులందరు పాఠశాల రోజుల్లో గత అనుభవాలను అనందంగా కలిసి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ ఇటుక మట్టిని తరలిస్తున్న వ్యాపారిపై చర్యలు తీసుకోవాలి

**- రోడ్డుపై బైఠాయించి ముస్త్యాల రైతుల ఆందోళన**



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 17 :** చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామం నుండి నర్సాయపల్లికి వెళ్లే రోడ్డుపై ఇటుక బట్టీల యజమానులు నడిపిస్తున్న భారీ టిప్పర్ల రాకపోకలతో రోడ్డు ధ్వంసమై గుంతల మయంగా మారిందని ముస్త్యాల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆదివారం రాత్రి చేర్యాల పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. చేర్యాల గ్రామ రెవెన్యూ శివారులో గల రామకృష్ణ అనే ఓ ఇటుకల వ్యాపారి స్థానికంగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి ఇతర జిల్లాలకు టిప్పర్ల ద్వారా రవాణా చేస్తూ భారీ వాహనాలను తిప్పుతూ రోడ్డును పూర్తిగా ధ్వంసం చేస్తున్నారని, అట్టి వ్యక్తిపై చర్యలు తీసుకుని రోడ్డు మరమ్మతులు చేపట్టాలని గ్రామ రైతులు, ప్రజలు డిమాండ్ చేయడంతో ఈ విషయంపై స్థానిక సీఐ శ్రీను, ఎస్ఐ నవీన్ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇటుకల వ్యాపారిపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు, గ్రామ ప్రజలు ధర్నా విరమించారు.

## బాలికలకు భరోసా కల్పించడమే షీ టీం లక్ష్యం

**ఝరాసంగం,నవంబర్17(జనం సాక్షి):**
సమాజంలో చిన్న పిల్లలు ముఖ్యంగా బాలికలు లైంగిక వేధింపులకు గురికాకుండా వారికి భరోసా కల్పించడానికే షీ టీం పని చేస్తుందని జహీరాబాద్ డివిజన్ షీ టీం హెడ్ కానిస్టేబుల్ నజీర్ అన్నారు. సోమవారం ఝరాసంగం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధ్యార్థులకు బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాలతో అడిషినల్ ఎస్పీ రవిందర్ రావు, డీఎస్పీ సైదానాయక్, టౌన్ సీఐ శివలింగం అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎస్ఐ 2 నారాయణ, షీ టీం కానిస్టేబుల్ గౌతమి,ప్రధానోపాధ్యయులు మల్లన్న, ఉపాద్యాయులు పాల్గొన్నారు.



# నేడే ఉమ్మడి మండలాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి



**శ్రీరంగాపూర్ నవంబర్ 17 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ పెబ్బేరు ఉమ్మడి మండలాల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవ వివరాలు ఉదయం 08:00 గంటలకు పెబ్బేరు మండలం కంచి రావు పల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రా న్ని ప్రారంభిస్తారు. ఉదయం 09:00 గంటలకు శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామంలో ఐకెపి పిఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 9:30 గంటలకు కంభలాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తారు. ఉదయం 10:00 గంటలకు నాగరాల గ్రామంలో ఐ కెపి%డ% పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తారు. ఉదయం 10:30 గంటలకు శ్రీరంగాపూర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 11:00 గంటలకు నాగసాని పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 11:30 గంటలకు పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభిస్తారు, వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12:00 గంటలకు పెబ్బేరు మండలం అయ్య వారిపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తారు .మధ్యాహ్నం 12:30 గంటలకు గుమ్మడం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్నీ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1:00 గంటలకు గుమ్మడంతండాలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1:30గంటలకు ఈర్లదిన్నె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం కార్యక్రమం పాల్గొంటారు. మధ్యాహ్నం 2:00 గంటలకు పెబ్బేరు పట్టణంలో శ్రీ బాలాజీ మినీ ఇండస్ట్రీ ప్రారంభోత్సవం చేస్తారు. మధ్యాహ్నం: 03:30 గంటలకు పీహెచ్సీసి (ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో) అదనపు గదుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం: 03:45 గంటలకు విలేకరుల కాలనిలో వాటర్ పైపు లైన్ కు భూమిపూజా కార్యక్రమం. పిఎసిఎస్ సాయంత్రం 4:00 గంటలకు బునియాదిపురం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు ప్రారంభోత్సవం చేస్తారు. సాయంత్రం 4:30 గంటలకు కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ మరియు వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం లో పాల్గొంటారు. సాయంత్రం: 5:00 జనంపేట గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కీర్తిశేషులు ఎండి. ఉమర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు .అనంతరం వరి కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభోత్సవంచేస్తారు. సాయంత్రం 5:30 గంటలకు వరి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంసాయంత్రం 6:00 గంటలకు శేరుపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం కావున ఇట్టి ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మరియు పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్,మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, సింగిల్ విండో అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# ప్రయాణికుల సౌకర్యార్థం 10 సిమెంట్ బెంచీల ఏర్పాటు




**న్యాల్ కల్, నవంబర్ 17, (జనం సాక్షి) :**
మండలంలోని వివిధ గ్రామాల ప్రయాణికుల సౌకర్యార్థం 10 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. మండలంలోని మల్గి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల యువనాయకుడు, తాజా మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి.. నాన్నమ్మ కీర్తి శేషులు మహాదేవి జ్ఞాపకార్థం, సోమవారం 8వ వర్ధంతి సందర్భంగా రూ:30 వేల విలువచేసే 10 సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు చేశారు. మండలంలోని గంగ్వార్, హద్నూర్, ముంగి, మిర్జాపూర్ (ఎన్), చినిగేపల్లి, ఇబ్రహీంపూర్, చాల్కి, మల్గి గ్రామాల ప్రధాన కూడలితో పాటు.. న్యాల్ కల్ లోని మాడివాల మహాదేవ్ కూడలి వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంట్ బెంచ్ లను ఏర్పాటు చేశారు. వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులతో పాటు గ్రామానికి చెందిన పలువురు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో రాజు, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# టీచర్ సపోర్టివ్ గ్రూపు విద్యార్థుల సంఖ్య తగ్గించండి

**- కాంప్లెక్స్ అధికారి గణేశ్ సింగ్**

**కృష్ణ, నవంబర్ 17 (జనం సాక్షి):** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాలను ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ నెలవారీ సందర్శనలో భాగంగా గుడెబల్లూర్ కాంప్లెక్స్ అధికారి గణేశ్ సింగ్ గారు మధ్యాహ్నం 3గంటల సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు..ఈ సందర్భంగా తరగతి గది బోధన,మధ్యాహ్న భోజన రికార్డులు,ఏఐ కంప్యూటర్ ల్యాబ్ రికార్డులు,లైబ్రరీ పుస్తకాల వినియోగం రికార్డులు,విద్యార్థుల వివరాలు,ఉపాధ్యాయుల హాజరు వివరాలు తదితరాలు పరిశీలించారు. తదనంతరం 3వ తరగతి పరిసరాల విజ్ఞానంలోని మన గ్రామం పాఠ్యాంశ బోధనను పరిశీలించి విద్యార్థుల చేత సరళ,సంయుక్త,సంశ్లిష్టాక్షర పదాలను బోర్డు పై రాసి చదివించి అభినందించి, టీచర్ సపోర్టివ్ గ్రూపు విద్యార్థుల సంఖ్యను క్రమక్రమంగా తగ్గించాలని పేర్కొన్నారు.. పాఠశాల విధులలో ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి రవికుమార్ ఆస్మా నిషాత్ జ్యోతి వాలంటీర్ శిరీష సర్వీస్ పర్సన్స్ సోఫీ శివమ్మ, ఆయా అంజమ్మ మధ్యాహ్న భోజన కార్మికులు పద్మమ్మ నర్సమ్మ సురేఖ హాఫీజా, పాల్గొన్నారు.




# పెద్దగొట్టిముక్ల శివాలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

**శివ్వంపేట నవంబర్ 17 జనంసాక్షి :** శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్ల గ్రామ శివారులోని పురాతనమైన శివాలయానికి కార్తీకమాసం నాలుగవ సోమవారాన్ని పురస్కరించుకొని జంట నగరాల తోపాటు ఉమ్మడి జిల్లా పరిధి లోని జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ఉమా సమేత సంగమేశ్వరుడిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు చండిక ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మొదటగా గణపతి, గౌరీ పూజ జరిపిన తర్వాత శివుడికి మహా న్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం వేద మంత్రోచ్ఛరణాల మధ్యన వైభవంగా నిర్వహించారు. అతర్వాత పసుపు, కుంకుమ గంధ, భస్మ, పంచామృతాలు, పుష్పాలు, బిల్వదళలతో అభిషేకాలు జరిపి, రుద్ర స్వరూపాన్ని వైభవం గా తీర్చిదిద్దారు. ఆ తదుపరి ఆలయ ప్రాంగణంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులు దీపాలు వెలిగించి, పెద్ద ఎత్తున దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరించారు. చివరగా ప్రధాన ఆలయంలో మంగళహారతి, మంత్ర పుష్పం లను పాటించి, భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమం ఆలయ నిర్వాహకులు గోలీపల్లి కవిత హన్మంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సులోచన ధర్మారెడ్డి, మురళీధర్ రెడ్డి లతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# ధాన్యం డబ్బు పడడం లేదు

**కొల్చారం ఎమ్మార్వో, కలెక్టర్ మీడియా ముందు**



ధాన్యం తూకం వేసి మిల్లుకు పంపిన "48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు పడతాయి" అని చెప్పినా ఆ హామీలు కాగితాలపై, కెమెరాల ముందు మాత్రమే మిగిలిపోయాయని దుర్గమ్మ విమర్శించారు."మాటలు చెప్పడం కాదు, రైతులకు న్యాయం చేయండి. మా వంటి చిన్న రైతుల పరిస్థితి అర్థం చేసుకోండి" అంటూ అధికారులను దుర్గమ్మ సోషల్ మీడియా ద్వారా నిలదీశారు. తనలాంటి సన్న చిన్న కారు రైతుల సమస్యపై వెంటనే స్పందించి చెల్లింపులు జరపాలని ఆమె కోరుతున్నారు. ఈ విషయమై చిన్న ఘనపూర్ సహకార సంఘం సీఈవో ను, సివిల్ సప్లై డిఎం ను వివరణ కోరడానికి ప్రయత్నించగా వారు ఫోన్లో అందుబాటులో లేరు.

# పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలి

**- బిఆర్ఎస్ యువ నాయకులు పోలే అశోక్**



**వెల్దండ నవంబర్ 17 (జనంసాక్షి) :**
పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ మండల నాయకులు పోలే అశోక్ విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు పోలే అశోక్ మాట్లాడుతూ.. పత్తి రైతుల నుండి ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామనే పరిమితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎత్తివేయాలని, ప్రతి రైతు నుండి 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయాల్సి ఉండగా సీసీఐ కేంద్రాలు ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం సరైనది కాదన్నారు. కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ 7 క్వింటాళ్లు పరిమితం చేశారని మిగతా పంటను ఎవరు కొంటారని ప్రశ్నిం చారు. మధ్య దళారుల దోపిడీకి రైతులను గురి చేయడానికే ఇటువంటి పద్ధతులు అనుసరిస్తున్నారని విమర్శించారు. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు చేస్తున్నారని, విదేశాల నుండి దిగుమతులను ప్రోత్సహిస్తే దేశంలోని స్వదేశీ రైతులు గిట్టుబాటు ధర రాక ఇబ్బందుల పాలవుతున్నారన్న విషయం ప్రభుత్వాలకు తెలియదా అని ప్రశ్నించారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ





**అమీన్పూర్, నవంబర్ 17 (జనం సాక్షి)**
అమీన్పూర్ పట్టణ పరిధిలో బీరంగూడ మల్లికార్జున హిల్స్‌లో నందారం సోదరులు నరసింహ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం 14వ మహా పడిపూజ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కన్నె స్వామి నందారం భరత్ గౌడ్, సందీప్ గౌడ్ సాన్నిధ్యంలో వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించగా, అయ్యప్ప భక్తులు వేల సంఖ్యలో పాల్గొని దేవాలయ ప్రాంగణాన్ని నిండా పూరించారు. కార్యక్రమంలో భాగంగా సంగీత విభావరి గంగాపుత్ర నర్సింగ్ రావు వారి బృందం ఆలపించిన భక్తిరస గానాలు భక్తులను మైమరిపించాయి. అనంతరం నిర్వహించిన మహా పడిపూజలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమానికి పలు పార్టీల రాజకీయ నాయకులు, స్థానిక గ్రామ ప్రజలు, అయ్యప్ప మాలధారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాచన్న స్వామి ఆలయం వరకు మహా పాదయాత్ర



**ఉమామహేశ్వర ఆలయంలో స్వామికి అభిషేకం**

**వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు**



**సంగారెడ్డి, నవంబర్ 17 ( జనం సాక్షి) :** జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ నుండి బడంపేట్ రాజన్న దేవస్థానం వరకు వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగిందని వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు తెలిపారు. అంతకుముందు సంగారెడ్డి జిల్లా పటాన్చెరు ఉమా మహేశ్వర ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని ప్రత్యేక అభిషేకాలు నిర్వహించినట్టు తెలిపారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉమామహేశ్వర దేవాల యం చైర్మన్ గౌరవ అధ్యక్షులు ఆకుల శంకరప్ప, సమాజ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో .. ముందుకు



**పాపన్నపేట, నవంబర్ 17 (జనంసాక్షి) :**
అభివృద్ధిలో మెదక్ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధి లోని చీకోడ్,నాగ్సాన్ పల్లి గ్రామాలలో నూతన ప్రభుత్వ పశు వైద్యాశాల లను ఆయన ప్రారంభించారు. ఈసందర్బంగా జిల్లా పశు వైద్య,పశు సంవర్ధక శాఖ అధికారి డా. ఎస్,వెంకటయ్య,వైద్యాధికారిణి డా. సౌమ్య,అధికారులు సిబ్బంది. ప్రవీణ్,సతీష్, పంచాయతీ రాజ్ ఏఈ గోపాల్,కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి,శ్రీనివాస్, గౌస్,భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు చేయూత

**వెంకటాపూర్ పాఠశాలకు ప్రింటర్ ను అందజేసిన దాత వంగ రాజేశ్వర్ రెడ్డి**

**నంగునూరు,నవంబర్ 17 (జనం సాక్షి)**
నంగునూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక (ఎంపిపిఎస్) పాఠశాలలో విద్యార్థుల ఉన్నత చదువుల కోసం వంగ రాజేశ్వర్ రెడ్డి ప్రింటర్‌ను పాఠశాలకు అందించారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే లక్ష్యంతో, పాఠశాల అవసరాలను గుర్తించి సంఘ సేవా దృక్పథంతో ఈ సహాయాన్ని అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకోని తల్లిదండ్రులకు చదువు నేర్పిన ఉపాధ్యాయులకు పాఠశాలకి మంచి పేరు తీసుకురావాలి చదువు విషయంలో పిల్లలు మెరుగ్గా చదవడం కొరకు అవసరమైనది తన వంతుగా సహాయం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందరం రవి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామరాజు ఉపాధ్యా యులు, అనిల్ యాదవ్, బాబు, బాలకిషన్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## గుర్తు తెలియని శవం లభ్యం



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 17 (జనం సాక్షి) :** గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రైల్వే స్టేషన్ వెహికల్ పార్కింగ్ ప్రదేశంలో ఒక గుర్తు తెలియని మగ మనిషి మృతదేహం లభ్యం అయినట్లు గద్వాల టౌన్ ఎస్ఐ తెలిపారు. వయస్సు అందాజా 40 సంవత్సరాలు, ఎవరైన గుర్తు పట్టగలిగితే గద్వాల టౌన్ ఎస్సైకి సమాచారం ఇవ్వగలరనీ, గద్వాల టౌన్ ఎస్ఐ ఫోన్ నంబర్ 8712670297 కు ఫోన్ చేస్తే మిగతా వివరాలు తెలుపుతామని ఎస్ఐ తెలిపారు.

# పటేల్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**జిల్లా యువజన అధికారి వి.కోట నాయక్**




**గద్వాల రూరల్ నవంబర్ 17 జనంసాక్షి**
గద్వాల పట్టణంలోని సోమవారం ఎస్వీ ఈవెంట్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా యువజన అధికారి వి కోట నాయక్ మాట్లాడు తూ దేశ ఐక్యతను ప్రతిబింబించేలా కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను నేటి యువతరం ముందుకు తీసుకుపోవాలని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మంగళవారం పాత బస్టాండ్ వైఎస్ఆర్ చౌక్ దగ్గర నుండి ఐక్యత మార్చ్ పేరుతో పాదయాత్ర నిర్వహించను న్నట్లు ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు విద్యావంతులు, మేధావులు డాక్టర్లు, లాయర్లు, విద్యార్థులు, ప్రతి ఒక్కరు పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయగలరని తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ రాజేందర్ గౌడ్ జిల్లా కన్వీనర్ బండల వెంకటరాములు,కో కన్వీనర్ కే. అనిల్ పాల్గొన్నారు.

## పీఆర్టీయూ మాజీ అధ్యక్షుడు మృతి

**న్యాల్ కల్, నవంబర్ 17, (జనం సాక్షి) :**



ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా న్యాల్ కల్ మండలంలో దాదాపు 20 సంవత్సరాలకు పైగా సుదీర్ఘంగా సేవలందించిన మండల మాజీ పీఆర్టీయూ అధ్యక్షుడు సంగమేశ్వర్ రెడ్డి మృతి చెందారు. పదవి విరమణ పొందిన అనంతరం.. గత కొంతకాలంగా అనారోగ్యంతో అస్వస్థతకు గురయ్యాడు. ఈ నెల16, ఆదివారం ఉదయం మృతి చెందారు. సంఘం మాజీ అధ్యక్షుడు స్వగ్రామం మణూర్ మండలం, ఫుల్ కూర్తి గ్రామంలో ఆదివారం అంత్య కియలు నిర్వహించారు. మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న వివిధ ఉపాధ్యాయ సంఘాలకు చెందిన జిల్లా, తాలూకా, మండల ఉపాధ్యాయ సంఘాల శ్రేణులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలివచ్చి అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. న్యాల్ కల్, బసంతాపూర్, చాల్కి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించారు.



## ఘనంగా నాగ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**గద్వాల రూరల్ నవంబర్ 17 జనంసాక్షి**



గద్వాల పట్టణంలోని 2వ వార్డ్ లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ శక్తి స్వరూపిణి తాయమ్మ దేవాలయం నందు నాగ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం, రావి, వేప చెట్టు కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులతో 2వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ లక్ష్మి నర్సమ్మ,లక్ష్మీకాంతారెడ్డి కాలనీవాసులని, భక్తులను కలుపుకొని బ్రాహ్మణులచే వేద మంత్రాలతో నాగ విగ్రహలను ప్రతిష్టించి,రావి,వేప చెట్టుకు కళ్యాణం జరిపించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సాయి శ్యామ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు,కాలనీ పెద్దలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ



**గద్వాల రూరల్ నవంబర్ 17**

వడ్డేపల్లి మండలం జూలేకల్ గ్రామంలో సోమవారం నాడు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు భూమి పూజ ఘనంగా నిర్వహించారు.గ్రామ పెద్దలు,యువకులు ఉదయము 9 గంటల నుండి 10 గంటల వరకు పూజా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు.

## ప్రజావాణికి 106 ఫిర్యాదులు

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 17 (జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరి ంచాలని కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 106 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరం

నినాదంతో సిపిఐ పార్టీ ఏర్పడిందని అన్నారు. బ్రిటిష్ ముష్కరులను పారదోలెందుకు అనేక మంది విప్లవ వీర కిశోరాలను భరత గడ్డకు రక్తార్పణ చేసిన చరిత్ర సిపిఐ దని అన్నారు. తెలంగాణలో భూమి కోసం, భుక్తి కోసం పీడిత జన విముక్తి కోసం నైజాం దొర గడియలను బద్దలు కొట్టి పేదలకు దున్నే వాడికే భూమి అంటూ భూమి పంచి పెట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ బహుళ జాతి పెట్టుబడిదారులకు దోచుపెడుతూ ఆదాని, అంబానీలా ఆస్తులకు కాపలాదారుగా వ్యవహరించడం విచారకరమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. జిల్లాలో దశాబ్దాల తరబడి కొనసాగుతున్న వలసలు నివారణ జరగాలంటే రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బీడు భూములకు సాగునీరు అదే విధంగా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేయాలని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.బాలకిషన్, ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాగీ కృష్ణ యాదవ్, అల్వాల్ రెడ్డి, గోవర్ధన్, పి సురేష్, డి. రాము, కే. పద్మావతి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. రాజు, జడ్చర్ల పట్టణ కార్యదర్శి కలీం, మన్సూర్, రాజశేఖర్, భాస్కర్ రెడ్డి, జంగయ్య, వెంకటేష్, రాష్ట్ర ప్రజానాట్యమండలి బృందం జగన్, గణేష్, ప్రవీణ్, వెంకన్న, భాస్కర్, జాను, లింగం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నిర్ధారిత వరి కొనుగోలు కేంద్రాలు అన్ని వెంటనే ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో నవంబర్17 జనంసాక్షి**



జిల్లాలో నిర్ధారించిన వరి కొనుగోలు కేంద్రాలను అన్నింటిని వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో వరి కొనుగోలు పై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.పానగల్ మండలంలో కోతలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, ఐకెపి, సహకార సంఘం వారు సమన్వయం చేసుకొని వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో వరి కోగోలు వేగం పెంచాలని, కొనుగోలు చేసిన ధాన్యం, రైతు వివరాలను వెంటనే ఆన్లైన్ లో డేటా ఎంట్రీ చేసి రైతుకు సత్వరమే డబ్బులు పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరి కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అలసత్వం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. జగన్మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, కోఆపరేటివ్ అధికారి ఇందిరా, ట్రాన్స్పోర్ట్ అధికారి మానస, మార్కెటింగ్ అధికారీ స్వరణ్ సింగ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది.తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.



# అశోక్ మృతి బాధాకరం

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్

**సదాశివపేట నవంబర్17 (జనం సాక్షి)**

మండల పరిధి నాగులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ యువత అధ్యక్షుడు అశోక్ మృతి పార్టీకి తీరని లోటు అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్ విచారం వ్యక్తం చేశారు. మరణించిన అశోక్ భౌతిక కాయానికి ఆయన పార్టీ శ్రేణులతో కలిసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అశోక్ మరణం పట్ల ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ విచారం వ్యక్తం చేయడం జరిగిందని, ఆయన సహకారంతో వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. పరామర్శించిన వారిలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల ఆంజనేయులు, నాగులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ లు నాగేష్, బాలయ్య, సంగమేష్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, నాయకులు అనిల్, శివకుమార్, భాస్కర్, రమేష్, రచ్చన్న స్వామి, బసంతి బీరయ్య, ముజీబ్ తదితరులు ఉన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు ప్రారంభం





**గద్వాల నడిగడ్డ, నవంబర్ 17 (జనం సాక్షి)**

రాష్ట్రవ్యాప్తంగా సోమవారం జిన్నింగ్ మిల్లుల యజమానులు వివిధ డిమాండ్లతో నిరసన వ్యక్తం చేస్తూ పత్తి కొనుగోలు బంద చేయడంతో, రైతులు ఇబ్బందులు పడకుండా సిసిఐ ఉన్నతాధికారులు, ప్రభుత్వ అను మతితో గద్వాలలో కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకు న్నామని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. సోమవారం సాయంత్రం గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి గద్వాల శివారులోని బాలాజీ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించారు. సోమవారం స్లాట్ బుక్ అయిన రైతులు ఉదయం నుంచే వాహనాల్లో పత్తిని అమ్మేందుకు కేంద్రానికి తీసుకురావడంతో వారికి ఇబ్బందులు కలగకుండా కలెక్టర్ సిసిఐ, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ప్రస్తుతానికి సిసిఐ నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా రైతులు ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కొనుగోలు ప్రక్రియ నిలిచిపోవడంతో స్లాట్ బుక్ చేసుకున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉన్నతాధికారుల సహకారంతో మిల్లు యజమానితో మాట్లాడి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించినట్లు చెప్పారు. ఎకరాకు 12 క్వింటాళ్లు పత్తిని కొనుగోలు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో త్వరలోనే సిసిఐ నుంచి ఆదేశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. డిఎస్పి మొగిలయ్య, సిసిఐ ప్రతినిధి రాహుల్, మార్కెటింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదగాలి

**నియోజకవర్గ మహిళలకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు**
**వారికుటుంబాల ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తున్న**
**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**
**ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకి రెడ్డి కృష్ణారెడ్డి**





**కల్వకుర్తి నవంబర్ 17 (జనం సాక్షి)** సుంకిరెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు 300 మంది వరకు మహిళలకు ఉద్యోగావకాశాల కల్పన ఇటీవల జరిగిన ఇంటర్వ్యూల ప్రక్రియ ద్వారా 71మంది మహిళలు ఉద్యోగంలో చేరారని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సీ ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో మహిళలు ఉద్యోగాల్లో చేరుతున్న సందర్భంగా కంపెనీని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఉద్యోగ అవకాశాలు పొందిన మహిళకు తన అభినందలు తెలియజేస్తున్నానని మహిళలు ఉధ్యోగాలు చేయడం వలన కుటుంబ ఆర్థిక స్థితి మెరుగై, పిల్లల చదువు,వైద్య,గృహ అవసరాలపై భారం తగ్గుతుంది అని అన్నారు. వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి కుటుంబ పరిస్థితులను నిర్ణయించడంలో మహిళలు కీలకపాత్ర పోషించగలుగుతున్నారు అని సమాజంలో మరింత గౌరవం గుర్తింపు లభిస్తోంది అని తెలిపారు.ఒక మహిళ ఉద్యోగంలో చేరడం అంటే ఆమె ఒక్కరే కాదు ఒక కుటుంబం మొత్తానికి గొప్పఆర్థిక భరోసానిస్తున్నట్టు అని తెలుపుతూ ఇటీవల వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంతో పాటు కల్వకుర్తి మరియు ఆమనగల్ మండలాల నుండి 71 మంది మహిళలు ఇంటర్వ్యూల ప్రక్రియ పూర్తి చేసుకుని ఈరోజు ఉద్యోగాలలో చేరారు అని ఇప్పటికే 300 మంది వరకు ఉద్యోగాల్లో చేరి విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అని అన్నారు.ఇంతమంది మహిళలు ఉద్యోగాల్లో చేరి వారి కుటుంబాలకు చేయుతగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉందని ఇలాంటి కార్యక్రమాలు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ముందు ముందు ఇంకా కొనసాగిస్తామనిమహిళలు అన్ని రంగాలలో అభివృద్ధిలో ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఎలక్ట్రానిక్ కంపెనీ ప్రతినిధులతో,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శేఖర్,శ్రీపతి,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి






**మహబూబ్ నగర్ బ్యూరో, నవంబర్ 17 (జనం సాక్షి)** ప్రజలు సుదూర ప్రాంతాల నుండి ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి తమ సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు సమర్పిస్తున్నారని, అట్టి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారం కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరం లో వివిధ శాఖల అధికారులను సమావేశ పరచి ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌లు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దరఖాస్తులు స్వీకరించారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో ప్రజలు అనేక రకాల సమస్యలను తెలియజేస్తున్న నేపథ్యంలో, స్వీకరించిన దరఖాస్తులు ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. ప్రజావాణి అనంతరం సమీక్ష జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు 3 నెలల పై బడి పెండింగ్ లో నున్న దరఖాస్తులను శాఖల వారీగా సమీక్షించారు. ప్రజావాణి, సి.ఎం. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కారం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కార స్థితిపై సమీక్షిస్తానని ఆయన తెలిపారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ నేడు ప్రారంభించి 5 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నషా ముక్త్ భారత అభియాన్ కార్యక్రమం ప్రారంభించి 5 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నేడు (మంగళవారం) కేంద్ర సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పంజాబ్ రాష్ట్రం అమృత్ సర్‌లో డ్రగ్స్‌కు నో చెప్పాలి అని సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ననుసరించి నేడు మంగళవారం జిల్లాలో డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్థాలు, దుష్ప్రభావాలపై అవగాహన కలిగించేందుకు జయ ప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల, ధర్మాపూర్‌లో జిల్లా స్థాయి సాముహిక ప్రతిజ్ఞ, అమృత్ సర్ కార్యక్రమం ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం లింక్‌ను షేర్ చేయడం జరుగుతుందని,జిల్లాలో స్వయం సహాయక సంఘాలు, అంగన్ వాడిలు, పాఠశాలలు, కళాశాలలో కూడా సంబంధిత అధికారులు కార్యక్రమం లింక్ ద్వారా వీక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నో చెప్పండి పోస్టర్‌ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జడ్.పి.సి. ఈ.ఓ వెంకట రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.




# 20న అంతర్జాతీయ బాలల దినోత్సవం

**సెన్ టు చిల్డ్రన్ కార్యక్రమం నిర్వహణ**

**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 17 (జనం సాక్షి):** జిల్లాలో ఈ నెల 20న అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ సహకారం తో ప్రయోగాత్మకంగా లిసెన్ టు చిల్డ్రన్ అనే కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో లిసెన్ టు చిల్డ్రన్ పై ఆయన వివరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ బాలలకు హక్కులు ఉంటాయని,బాలలు నుండి వినడం ద్వారా వారి అభిప్రాయాలను, ఎదురయ్యే సమస్యలను గుర్తించి క్రోడీకరించి, విశ్లేషణ చేసి మహిళా,శిశు,సంక్షేమ శాఖ,పోలీస్,వైద్య ఆరోగ్య శాఖ ,విద్యా శాఖ,పంచాయతీ ,ఇతర శాఖల సమన్వయంతో వాటిని పరిష్కరించి బాలల హక్కుల రక్షణ, వేధింపుల నుండి రక్షణ,అన్ని విధాలుగా వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 17 మండలాల్లో,మూడు మున్సిపాలిటీల్లో 22 చోట్ల ఈ నెల 20 న లిసెన్ టు చిల్డ్రన్ కార్యక్రమం ను నిర్వహించుటకు మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, పంచాయతీ శాఖ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20 న సజెషన్ బాక్సులి లలో సలహాలు,సూచనలు,సమస్యలను పిల్లలు అందించవచ్చని తెలిపారు.అదే విధంగా హెల్ప్ లైన్,వాట్సప్ నంబర్ 9154784095 కూడా తమ సలహాలు,సూచనలు,సమస్యలు వివరించవచ్చని తెలిపారు.సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా,జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి,మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పట్టపగలే చోరీ

పోయారని బాధితుడు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మధ్యాన్నం 1గంటల ప్రాంతంలో మొగుడంపల్లి లోని భందువుల వద్ద శు భకార్యానికి కుటుంబ సమేతంగా ఇంటికి తాళంవేసి వెళ్లారు.ఇంట్లో ఎవరులేరని గ్రహించిన దొంగలు ఇంటితాలన్నీ పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి బీరువాలోని లాకర్‌ను పగులగొట్టి అందులో వున్న బంగారు నగలు,వెండిని ఎత్తుకెళ్లారు. శు భకార్యానికి వెళ్లి సాయంత్రం 5గంటల ప్రాంతంలో ఇంటికి తిరిగి వచ్చిన కుటింబీకులు ఇంటితాళం పగలగొట్టి ఉండడంతో ఒక్కసారిగా అవాక్కయ్యారు. వెంటనే తేరుకొని ఇంట్లోకి వెళ్లకుండా పోలీసులకు ఫోన్ చేయగా వెంటనే పట్టణ ఎస్సై వినయ్ కుమార్,డి యస్పి సైదా నాయక్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దొంగల ఆనవాళ్లను తెలుసుకోవడం కోసం వేలిముద్రలు నిపులను జిల్లా కేంద్రం సంగారెడ్డి నుండి రప్పించారు. కాలనీలో వున్న పలు సిసి కెమెరా పుటేజిలను, కాలనీకి వెళ్లే దారిలో పోలీసులు అమర్చిన సిసి కెమెరాలను,కాలనీ ప్రక్కనే వున్న యాన్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో వున్న సిసి టీవీ పుటేజీలను పరిశిలించారు. సోమవారం ఉదయం పట్టణ సీఐ శివలింగం సంఘటాస్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసును నమోదు చేసిన పోలీసులు త్వరలో దొగలను పట్టుకొని పోయిన సొమ్మును రికవరీ చేస్తామని బాధితునికి హామీ ఇచ్చారు.

# అధికార పార్టీ నాయకులు ప్రతిపక్ష నేతల మీద కక్ష సాధింపు చర్యలు, అక్రమ కేసులు పెట్టుడు మానుకోవాలి

**– డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి**



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 17 (జనం సాక్షి) :** పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు పైన ఒక వ్యక్తి పెట్టిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తప్పుడు కేసు నమోదు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి, మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్లు మల్లికార్జున్ గౌడ్,బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్లు నాయకులతో కలసి సోమవారం మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్‌ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తప్పుడు కేసు నమోదు చేయడం విషయంలో పూర్తి విచారణ జరిపి కేసు కొట్టివేయాలని కోరారు. సంఘటననే జరగనప్పుడు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ఎలా ఎఫ్ఐఆర్ ఫైల్ చేస్తారని డిఎస్పిని ప్రశ్నించారు. ఇదేవిధంగా అధికార పార్టీ నేతలు ఇలాంటి కేసులు పెట్టుకుంటా పోతే ఉపేక్షేది లేదని, పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు పోలీస్ వ్యవస్థ పై గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలి, కానీ ఆ గౌరవాన్ని తగ్గించే విధంగా ఉండకూడదని పేర్కొన్నారు.

పార్టీ కార్యకర్తకు, నాయకులకు అందరికీ అండగా ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికార పార్టీ నేల నేతలు ఇలాంటి తప్పుడు పెట్టడం, రాత్రిపూట ప్రతిపక్ష నాయకుల ఇండ్ల పైకి పోలీసులను పంపడం అరెస్టులు చేస్తామనడం, బెదిరింపులకు గురి చేయడం, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. లేని యెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర పరిమాణాలు ఎదుర్కో వాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రతిపక్ష నాయకుల పైన కేసులు పెట్టడంలో ఉన్న శ్రద్ధ మెదక్ అభివృద్ధిపై పెట్టాలని విమర్శించారు.

# ఎంపికైన క్రీడకారులకు శిక్షణ : జిల్లా జనరల్ సెక్రటరీ కురుమయ్య



**వీపనగండ్ల, నవంబర్ 18(జనం సాక్షి)** వనపర్తి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యచంద్ర ప్యాలెస్ స్కూల్లో జూనియర్ బాలబాలికలకు సీనియర్స్ మెన్,ఉమెన్స్‌కి సెలక్షన్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సెలక్షన్ కు సుమారుగా జూనియర్ విభాగంలో 80 మంది, సీనియర్ విభాగంలో 60 మంది క్రీడాకారులు పాల్గొనారు.

కార్యక్ర మానికి ముఖ్య అతిథులు వనపర్తి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, జనరల్ సెక్రెటరీ కురుమయ్య, జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర్ గౌడ్, శాధికారి గోపాలం, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు చంద్రశేఖర్, వెంకట్ రాములు, అసోసియేషన్ సభ్యులు కమలాకర్, సురేష్,సంతోష,కిషోర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్రస్థాయిలో వనపర్తి జిల్లాకు జూనియర్ విభాగం మరియు సీనియర్ విభాగాలు రెండు కూడా మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఎంపికైన క్రీడాకారుల కి పది రోజులపాటు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూనియర్ విభాగం బాలురకి మూలమల్ల గ్రామంలో జూనియర్ బాలికల విభాగం సూర్యచంద్ర ప్యాలెస్ స్కూల్లో సీనియర్ విభాగం క్రీడాకారులకి కంచిరావుపల్లి గ్రామంలో శిక్షణ శిబిరాలు జరుగుతాయి అన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**- కనీస మద్దతు ధరతో పాటు బోనస్**
**- పిఏసిఎస్ చైర్మెన్ తలసాని జనార్ధన్ రెడ్డి**



**ఊర్కొండ నవంబర్ 17 (జనం సాక్షి)** కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని ,వరి కొనుగోలు కేంద్రాలలో కనీస మద్దతు ధరతో పాటు బోనస్ వస్తుందని పిఏసిఎస్ చైర్మెన్ జనార్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం ఊర్కొండ మండల కేంద్రం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్బ ంగా పిఏసిఎస్ చైర్మెన్ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. వరి రకంలో గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు,సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ అదనంగా అందించనున్నట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని రైతులకు సూచించారు. వ్యవసాయ అధికారిని దీప్తి,డైరెక్టర్లు ఫరీద్, వెంకటయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్,నాయకులు తిరుపతి రెడ్డి,అయిబ్ పాషా,శ్యామ్ సుందర్ రెడ్డి,పర్వత్ రెడ్డి,మ్యాకల శ్రీనివాసులు, యాదయ్య,దార బంగారయ్య, లక్ష్మ రెడ్డి,ప్రసాద్, రైతులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి

**- ఉర్కొండ ఎంపీడీవో కృష్ణయ్య**


**ఊర్కొండ నవంబర్ 17, (జనం సాక్షి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని,ఇండ్ల ప్రగతిని పరిశీలించడం జరిగిందని ఎంపీడీవో కృష్ణయ్య పేర్కొన్నారు. ఉరుకొండ మండల పరిధిలోని బొమ్మరాసిపల్లి గ్రామాన్ని సోమవారం సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన ప్రతి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పరిశీలించగా,గ్రామానికి మంజూరు అయిన బొమ్మరాసి పల్లి మొత్తం 16 ఇండ్లకు గాను నేటి వరకు బిలో బేస్మెంట్ పనులు జరుగుచున్నవి 1 ఇల్లు,బేస్మెంట్ పని పూర్తి అయినవి 1 ఇల్లు,గోడలపని నడుస్తున్నవి 1 ఇల్లు,రూఫ్ లెవెల్ పూర్తి అయినవి 1 ఇల్లు,స్లాబ్ పూర్తి అయినవి 3 ఇండ్లు,భూమి సమస్య ఉండి ప్రారంభించనివి 7 ఇండ్లు,ఇండ్లు కట్టుకోవడానికి ఇష్టం లేని వారు ఇద్దరు.ఈ గ్రామానికి వివిధ దశల్లో పూర్తి అయిన ఇండ్లకు మొత్తం రూ.8.00 లక్షలు విడుదల కాబడినవి.వివిధ దశల్లో ప్రగతిలో ఉన్న లబ్ధిదారులు త్వరగా పనులు పూర్తి చేసుకొనుటకు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్శనలో హౌజింగ్ ఏఈ కవిత,ఎంపీఓ లక్ష్మణ్ నాయక్,ఎపివో నర్సింహా,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్థాయి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## చేర్యాల డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు




**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 17 :** చేర్యాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుంచి 20 వరకు జరిగే జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ప్రణీత ఆద్వర్యంలో బుక్స్ ఎగ్జిబిషన్ ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రణీత మాట్లాడుతూ లైబ్రరీ వనరులను విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదిగి,ఉన్నత ఉద్యోగాలు సాధించి కళాశాలకు సమాజానికి మార్గదర్శకంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని ఆమె విద్యార్థులకు కోరారు. గ్రంథాలయ ఇంచార్జి యన్.రజిని, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్.గంగయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ యన్ శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం డబ్బు పడడం లేదు



25 రోజుల క్రితమే సహకార సంఘం ద్వారా రైస్‌మిల్కు ఇచ్చాం. కానీ ఇప్పటికీ మా బ్యాంక్ ఖాతాల్లో ఓ రూపాయి కూడా జమ కాలేదు,” అంటూ ఆమె వేదనను సోషల్ మీడియాలో బయటపెట్టడంతో స్థానికంగా హల్చల్‌గా మారింది.

# షీ-లీడ్స్ స్ఫూర్తి.. మహిళా బ్లూ కోల్ట్స్ విప్లవం

## కరీంనగర్‌లో వినూత్న పోలీసింగ్.. కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 17 (జనంసాక్షి) :** 'మేమున్నాం' అనే ధైర్యాన్ని, భరోసాను కేవలం మాటల్లో కాదు, చేతల్లో చూపిస్తున్నారు కరీంనగర్ పోలీసు కమీషనరేట్‌లోని మహిళా పోలీసులు. పోలీసు శాఖలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ, కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం వినూత్నమైన 'షీ-లీడ్స్' శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేవలం ఆఫీస్ విధులకే పరిమితం కాకుండా, మహిళా పోలీసులను 'విజిబుల్ పోలీసింగ్'లో ముఖ్య భాగస్వామ్యం చేసేందుకు వారికి 'బ్లూ కోల్ట్స్' విధులు కేటాయించడం, ఈ ఆలోచన ఇప్పటికే సత్ఫలితాలనిస్తోంది. ప్రజలకు భద్రతపై మరింత దృఢమైన నమ్మకాన్ని కల్పించడంలో మహిళా బ్లూ కోల్ట్స్ కీలకపాత్ర పోషిస్తున్నారు. అయితే క్షేత్ర స్థాయిలో సంఘటనలు ఎదురైనపుడు సమర్ధవంతంగా ఎదుర్కొనేలా మహిళా పోలీసులను తీర్చిదిద్దడం ఈ కార్యక్రమ ముఖ్యోద్దేశం అని సీపీ తెలిపారు.

**క్షేత్రస్థాయిలో ఎదుర్కొనే సవాళ్లకు సమగ్ర శిక్షణ**

'పోలీసు శాఖలో విధులు నిర్వహించాలంటే శారీరక ధృడత్వంతో పాటు మానసికంగా కూడా ధృడంగా ఉండాలని, మనల్ని మనం రక్షించుకునే స్థితిలో ఉన్నపుడే ప్రజలను రక్షించగలం' అని సీపీ గౌష్ ఆలం ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ నినాదానికి అనుగుణంగానే, దాదాపు 100 మంది మహిళా పోలీసులకు (షీ టీమ్స్ సభ్యులతో సహా) రెండు దశల్లో కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలో ప్రత్యేక శిక్షణను అందిస్తున్నామని తెలిపారు.

**కరాటే (అన్ ఆర్మ్డ్ కంబాట్ కోర్స్)**

ఆత్మరక్షణ విద్యలో సుశిక్షితులుగా తీర్చిదిద్దడం ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని, వీరు తమను తాము రక్షించుకోవడమే కాక, ఆపదలో ఉన్న పౌరులకు రక్షణ కల్పించేలా వీరికి శిక్షణ అందిస్తున్నామన్నారు.

**నిరసనకారుల నిర్వహణపై శిక్షణ**

ధర్నాలు, నిరసనల్లో ముఖ్యంగా మహిళా నిరసనకారులను తరలించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలుపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ సున్నితమైన అంశాలను ఎలా సమర్థంగా, మానవీయంగా నిర్వహించాలో నేర్పిస్తున్నామన్నారు.

**మానసిక ఒత్తిడి అధిగమనం**

కఠినమైన క్షేత్ర స్థాయి విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు, పోలీసులకు మానసిక ధృడత్వాన్ని పెంచేలా ఈ శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించామని సీపీ తెలిపారు.

**భరోసాకి కొత్త అర్థం**

క్షేత్ర స్థాయిలో సంఘటనలు ఎదురైనపుడు, ఏ మాత్రం తొట్రుపాటు లేకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కొనేలా ఈ శిక్షణ మహిళా పోలీసులను సన్నద్ధం చేస్తోంది. విధి నిర్వహణలో నిరంతర అప్రమత్తత అవసరమని, నేర్చుకున్న ఈ అంశాలను అవసరమైతే తప్పకుండా ఉపయోగించుకోవాలని సీపీ మహిళా పోలీసులకు సూచించారు. కరీంనగర్ పోలీసు కమీషనరేట్ తీసుకున్న ఈ 'షీ-లీడ్స్' చొరవ, మహిళా శక్తిని కేవలం కార్యాలయానికే పరిమితం చేయకుండా, ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా వారికి మరింత దగ్గరయ్యేలా చేస్తుందని సీపీ ఆశాభావం వ్యక్తం చేసారు. మహిళా బ్లూ కోల్ట్స్ బృందం వీధుల్లో తిరుగుతుంటే, తమకు రక్షణ ఉందనే ధైర్యం, ఆత్మవిశ్వాసం ప్రజల్లో మరింత పెరుగుతాయని సీపీ అభిప్రాయ పడ్డారు. ఈ వినూత్న సంస్కరణ ద్వారా కరీంనగర్ పోలీసు శాఖ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సత్ఫలితాలనిస్తుందని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఏసీపీ శ్రీనివాస్ జి, వేణుగోపాల్, మాధవి, కరాటే మాస్టర్ వసంత్ కుమార్ ఇతర ఇన్‌స్పెక్టర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యువకుడిపై పోక్సో కేసు నమోదు

## రిమాండ్‌కు తరలింపు.. ఉరుకొండ ఎస్సై కృష్ణదేవ

**ఉర్కొండ, నవంబర్ 17 (జనంసాక్షి) :** ఊర్కొండ మండలంలో ఓ యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ తరలించారు. ఎస్సై కృష్ణదేవ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గుడిగానిపల్లి గ్రామానికి చెందిన గుండూరు పరమేష్ ఒక మైనర్ బాలికను లైంగికంగా వేధించిన సంఘటనలో ఇదివరకే కేసు నమోదు చేశాం. సోమవారం కోర్టుకు హాజరుపరచగా జడ్జి 15 రోజుల రిమాండ్ విధించారు. సదరు యువకుడిని జైలుకు పంపించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో మైనర్ బాలికలనుగాని, మహిళలనుగాని ఎవరైనా లైంగికంగా వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కృష్ణదేవ హెచ్చరించారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఊర్కొండ నవంబర్ 17 (జనంసాక్షి) :** నేడు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ మండల ఏఈ సాయన్న గౌడ్ తెలిపారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని 132/33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా మండల కేంద్రంతో పాటు జకినాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాల్లో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.



# ఆటో యూనియన్, కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

## జిహెచ్ఎంసి ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్

## పవన్ కల్యాణ్ ను సన్మానించిన సంఘాల నాయకులు

**హైదరాబాద్, నవంబర్ 17 (జనంసాక్షి) :** జిహెచ్ఎంసి ట్రేడ్ యూనియన్ నగర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ను పలువురు కార్మిక నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యల పట్ల చిత్తశుద్ధితో ఉందని, ఆటోవాలాలకు సంబంధించిన సంక్షేమం విషయంలోను కృషి చేస్తుందని తెలిపారు. తమ పరిధిలోని కార్మికుల సమస్యలతో పాటు ఆటో యూనియన్ కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఆటో యూనియన్ కి సంబంధించిన ఏవైనా ఇబ్బందులు తమ దృష్టికి రాగానే ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లి తక్షణంగా పరిష్కరించేందుకు చొరవ చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఐఎన్టియుసి అధ్యక్షుడు ఎర్ర విజయ్ రావు, కొమ్ము రాజు, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్ ఆజాం భాయ్ పాల్గొన్నారు.

# 'ఆగన్న ఆకస్మిక మృతిపై' తెలుగుదేశం పార్టీ నాయకుల సంతాపం



**కరీంనగర్ జిల్లా బ్యూరో, నవంబర్ 17 (జనంసాక్షి):** ఎన్టీఆర్ వీరాభిమాని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కళ్యాడపు ఆగయ్య మరణంపై తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంటు ఇంచార్జి వంచ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పెద్దలు బక్కని నర్సింహులు, టీడీపీ జిల్లా, రాష్ట్ర నాయకులు విచారం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో నైతిక విలువలు పాటించే నాయకులు అరుదని, అందులో కళ్యాణపు ఆగయ్య ఒకరని వారు పేర్కొన్నారు. కళ్యాడపు ఆగయ్య మృతితో ఆ పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని వారు పేర్కొన్నారు. ఆగయ్యతో కలిసి పనిచేశామని తమకు మంచి అనుబంధం ఉందని గుర్తు చేశారు. ఎన్టీఆర్ వీరాభిమాని అయిన కళ్యాడపు ఆగయ్య ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులుగా. టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శిగా, కరీంనగర్ పట్టణ అధ్యక్షునిగా, నగర అధ్యక్షునిగా, నియోజకవర్గ ఇన్చార్జిగా అనేక సేవలందించారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని ఘన నివాళులర్పించారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, నవంబర్ 17 (జనంసాక్షి) :** కట్టరాంపూర్ లోని కార్తికేయ నగర్ కాలనీలో చాలాకాలంగా పెండింగులో ఉన్నటువంటి డ్రైనేజీ సమస్యను సుడా నిధులు పది లక్షలు మంజూరు చేసి సమస్యను పరిష్కరిస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని మున్సిపల్ సాధారణ నిధులతో పాటు సుడా నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని నగర సుందరీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని అన్నారు. స్థానికుల కోరిక మేరకు కార్తికేయ నగర్ నుండి అపూర్వ ఎంక్లేవ్ మీదుగా కట్టరాంపూర్ మెయిన్ రోడ్డు వరకు డ్రైనేజీ, రోడ్డు నిర్మాణం చేపడుతామని నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పోరేటర్ ఆకుల నర్మద నర్సయ్య, నెల్లి నరేష్, దన్న సింగ్, బత్తిని చంద్రయ్య, గంగుల దిలీప్, విఠల్ రెడ్డి, సూర్య నారాయణ, సత్యంరావు తదితరులు పాల్గొన్నారు.